TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య  సంపుటి 1  సంచిక 36  ప్రింటర్ : గుండూర్ శ్యామ్ .  మంగళవారం 23 డిసెంబర్ 2025  వెల 4:00

“నిజాయితీ” ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

### బోడుప్పల్‌లో ప్రియుడితో కలిసి

### భర్తను చంపి హార్ట్ ఎటాక్‌గా నమ్మించాలని చూసిన భార్య

## కేసును చేధించిన పోలీసులు



**వివాహేతరసంబంధానికి అడ్డువస్తున్నాడని హత్యకు కుట్ర భార్యతో సహాముగ్గురు నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**హైదరాబాద్, డిసెంబర్ 22 (నిజాయితి) :**
వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని ప్రియుడు, అతని స్నేహితులు కలిసి భర్తను చంపిన సంఘటన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బోడుప్పల్ తూర్పు బృందావన్ కాలనీలో వి జె అశోక్ (45) తన భార్య పూర్ణిమ(36), కొడుకుతో నివాసం ఉంటున్నారు. అశోక్ శ్రీనిధి విశ్వవిద్యాలయంలో లాజిస్టిక్ మేనేజర్‌గా, భార్య పూర్ణిమ ఇంటి దగ్గరే ప్లేస్కూల్ నడుపుతూ జీవనం సాగిస్తునారు. తన భార్య పూర్ణిమ, గతంలో అదే కాలనీలో నివాసం ఉన్న ప్రియుడు భవన నిర్మాణ కార్మికుడు పాలేటి మహేష్‌తో అక్రమ సంబంధం ఉందని అనుమానం పెంచుకున్న భర్త తన భార్యను ప్రశ్నించడం వేధించడం ప్రారంభించాడు. దీని కారణంగా తన భార్య ప్రియుడుతో కలిసి భర్తను అంతమొందించడానికి కుట్రపన్నారు. ప్రియుడి స్నేహితుడైన యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన భూక్య సాయికుమార్ (22) సహాయంతో ఈనెల 11న తన భర్త పని నుండి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మహేష్ ,సాయి కుమార్ అతని పట్టుకుని దాడి చేయగా భార్య అతని కాళ్లు పట్టుకుంది. మహేష్ మూడు చున్నీలతో మృతుడి గొంతు కోసి హత్య చేశారు. హత్య తర్వాత నిందితుడి బట్టలు మార్చిన భార్య సాక్షాలు లేకుండా చేయడానికి వస్తువులను చిందరవందరగా పడేశారు. తన భర్త గుండెపోటు వల్ల మరణించాడని బంధువులను తప్పుదారి పట్టించింది. తన భర్త ఇంటి వాష్ రూమ్ లో అపస్మారక స్థితిలో పడి ఉన్నారని మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు ప్రకటించారని మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

మొదట్లో ఎలాంటి అనుమానం కలుగలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మృతదేహంపై అనుమానస్పద గాయాలు కనిపించడంతో, సిసిటివి ఫుటేజ్, సాంకేతిక ఆధారాలు ఆపిల్ ఫోన్ (ఏ2), రక్తంతో తడిసిన మూడు చున్నీలు, మరకలున్న చొక్కా బనియన్, మరణించిన వ్యక్తి విరిగిన పళ్ళు, నేర నిరూపణ చేసి ఫోటోలు, వీడి యోలు ఉన్న ఒక పెన్ డ్రైవ్, ఫ్యాషన్ ప్రో 2 వీలర్ బైక్ (ఏ 3), రక్తపు మరకలు ఉన్న ప్యాంటు చొక్కా (ఏ3) ఆధారా లతో ఏ1 తన భార్య పూర్ణిమ, ఎ2 పాలేటి మహేష్ , ఎ3 భూక్య సాయికుమార్‌గా నిందితులుగా గుర్తించారు. కేసును సెక్షన్ 194 బిఎన్ఎస్ఎస్ నుండ సెక్షన్ 103(1),238 ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్‌కు మార్చారు. రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు ఐపిఎస్ సంయకత్వంలో మల్కాజిగిరి జోన్ డిసిపి సిహెచ్ శ్రీధర్, మల్కాజ్గిరి డివిజన్ ఎసిపి ఎస్ చక్రపాణి, ప్రత్యక్ష పర్యవేక్షణలో కేసును గుర్తించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిఐ గోవిందరెడ్డి, ఎస్ఐ నర్సింగరావు, ఉదయ భాస్కర్, సిబ్బంది బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు.

## సౌత్ ఇండియాలో రెండో సోలార్ విలేజ్‌గా తూడుకుర్తి



- ఇకపై తూడుకుర్తి అనామక గ్రామం కాదు - దేశానికే ఆదర్శంగా నిలిచే సోలార్ గ్రామం!
- తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డే తనకు బలమైన ప్రేరణగా పేర్కొన్ననాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 (నిజాయితి) :**
దక్షిణ భారతదేశంలోనే రెండవ సోలార్ గ్రామంగా చరిత్రకు ఎక్కుతున్న తన స్వంత గ్రామం తూడుకుర్తి ఇకపై అనామకంగా ఉండబోదని, భారత దేశానికే ఆదర్శ గ్రామంగా పేరొందబోతుందని, తద్వారా తన కన్నఊరు తూడుకుర్తి రుణం తీర్చుకుంటున్నానని స్థానిక ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.

### సౌత్ ఇండియాలోనే తొలి సోలార్‌విలేజ్‌గా కొండారెడ్డిపల్లి.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి స్వంత గ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం లోని కొండారెడ్డిపల్లి గ్రామం దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి పూర్తి సౌరశక్తితో నడిచే గ్రామంగా మరియు దేశంలో గుజరాత్‌లోని మోధేరా తర్వాత రెండవ పూర్తి సౌరశక్తితో నడిచే గ్రామంగా గ్రామంగా అవతరించిందని ఎమ్మఎల్యే గుర్తు చేశారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో 514 ఇళ్లు, 11 ప్రభుత్వ భవనాలు సౌరశక్తితో పనిచేస్తాయి, దీని ద్వారా గ్రామస్తులు విద్యుత్తును ఉత్పత్తి చేసి గ్రిడ్‌కు అమ్మడం ద్వారా ఆదాయం పొందుతున్నారు, ఇది ఒక నమూనా సౌర గ్రామం అన్నారు.

ఇదిలా ఉండగా కొండారెడ్డిపల్లిని ఆదర్శంగా తీసుకొని తను పుట్టిన ఊరు తూడుకుర్తిని సౌత్ ఇండియాలో రెండో సోలార్ విలేజ్‌గా తెరమీదికి తెచ్చిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కన్న ఊరు రుణం తీర్చుకుంటూ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నారు. ఈ అభివృద్ధి ప్రస్థానంలో తన తండ్రి ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి తనకు బలమైన ప్రేరణగా ఉండటం అత్యంత ఆనంద దాయకమైన విషయంగా రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇకపై తూడుకుర్తి గ్రామం అనామకమైనది ఉండబోదని, దక్షిణ భారతదేశంలోనే రెండవ సోలార్ విలేజ్‌గా చరిత్రలోకి ఎక్కుతున్నందుకు తనకెంతో గర్వకారణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## సమాజంలో శాంతి, సోదరభావం మరింత బలపడాలి

## క్రిస్మస్ ప్రేమ విందులో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 (నిజాయితి) :**
ఈరోజు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖజీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నాగర్‌కర్నూల్ పాస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ప్రేమవిందు కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు ఎల్లవేళలా చల్లగా, సుఖసంతోషాలతో ఉండాలని యేసు ప్రభువును ప్రార్థిస్తూ, తమపై ఎల్లప్పుడూ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. సమాజంలో శాంతి, సోదరభావం మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు, క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ యం. క్రిస్టోఫర్, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, స్థానిక మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు తిరిగి పొందేందుకు సువర్ణావకాశం

### గత పది సంవత్సరాల నుండి క్లెయిమ్ చేయకుండా ఉండిపోయిన డబ్బులు తిరిగి పొందేందుకు సువర్ణావకాశం - డిసెంబర్ 24న ఐ.డి. ఒ .సి సమావేశ మందిరంలో మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి, డిసెంబర్ 22 (నిజాయితి) :**
ఎప్పుడో బ్యాంకులో డబ్బులు జమ చేసి మరచిపోవడం, బీమా, మ్యూచువల్ ఫండ్, డివిడెంట్ లు, స్టాక్ మార్కెట్ షేర్లు తదితర డబ్బులు తిరిగి పొందేందుకు రిజర్వు బ్యాంక్ ఆదేశాల మేరకు అక్టోబర్ 1 నుండి మరో అవకాశం కల్పించిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాలో ఉమ్మడి శిబిరం ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. డిసెంబర్ 24న ఐ.డి. ఒ.సి. సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ ఉమ్మడి శిబిరం పనిచేస్తుందని, 10 సంవత్సరాలకు పైబడిన మరచిపోయిన లావాదేవీలు పొందేందుకు శిబిరంలో జిల్లా లోని బ్యాంకులు, బీమా సంస్థలు, డివిడెంట్ లు, స్టాక్ మార్కెట్ బ్రోకరేజ్ లు పాల్గొంటారని, వనపర్తి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ డబ్బును క్లెయిమ్ చేసుకోవాల్సిందిగా సూచించారు. 10 సంవత్సరాలకు పైబడిన బ్యాంకు ఖాతాలు, డిపాజిట్ల వివరాలు తెలుసుకునేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్గం వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేశారు.

## రికార్డు మొదలైంది

### ఒక్క రూపాయికే దహన సంస్కారాలు,

### గ్రామ పంచాయతీ ద్వారా నిర్వహించేందుకు తీర్మానం.




**గంగాధర / కరీంనగర్, డిసెంబర్ 22 (నిజాయితి) :**
ఒక్క రూపాయికే దహన సంస్కారాలు, గ్రామ పంచాయతీ ద్వారా నిర్వహించేందుకు తీర్మానం.
నూతన పాలకవర్గం తొలి సమావేశంలోనే తీర్మానించిన పాలకవర్గం.
ఒక్క రూపాయికే దహన సంస్కారాలు ప్రారంభించిన తొలి గ్రామ పంచాయతీగా చరిత్రలో నిలిచిపోనున్న బూరుగుపల్లి. (గంగాధర మండలం,కరీంనగర్ జిల్లా)
గ్రామపంచాయతీలో ప్రారంభించడానికి ముందడుగేసిన యువ నాయకుడు,సామాజిక
సేవకుడు, రక్తదాత, సర్పంచ్ దూలం కళ్యాణ్ కు హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్న గ్రామ ప్రజలు

## కృష్ణా నది ప్రవహించేదే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా..

**బచావత్ ట్రిబ్యునల్ ద్వారా జూరాలకు నీటి కేటాయింపు జరిగింది.**
**సముద్రంలో కలిసే నీళ్ళు మనకు రావాలని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేశారు**
**మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి..**
**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ గురించి కేసీఆర్ క్లుప్తంగా వివరించారు..**
**మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి, డిసెంబర్ 22 (నిజాయితి) :**
కృష్ణ నది ప్రవహించేదే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అని సరైన సమయంలో ప్రాజెక్ట్ లు కట్టకపోవడం వల్లే పాలమూరు జిల్లా కు ఈ దుస్థితని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే లు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి , స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు నిజాం కాలంలో ఉన్నటువంటి ప్రాజెక్టు లను ఉమ్మడి ఏపీ లో రద్దు చేశారని బచావత్ ట్రిబ్యునల్ ద్వారా జూరాల కు నీటి కేటాయింపు జరిగిందని ఆరున్నర టీఎంసి లు మాత్రమే జూరాలలో ఉంటాయన్నారు. లక్ష పదివేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ముప్పై మూడు ఏళ్ళు పట్టిందని పూర్తిస్థాయి నీళ్లు నింపకుండా గేట్ లు తెరిచి పెట్టేవాళ్ళన్నారు. కర్ణాటక రాష్ట్రంలో పరిహారం ఇవ్వకుండా నాలుగేళ్లు ఆపారని తొమ్మిది టీ ఎం సి లు వాడుకోలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉందన్నారు. యాసంగికి క్రాప్ హాలీడే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని జూరాల కింద సొంత ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఇంత భారీ వర్షాలు కురిసిన సాగునీళ్లు వాడుకోవడం లో అవగాహన లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు బుద్ధి లేని మాటలు మాట్లాడుతున్నారని
పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు రోజుకి అవసరమైన నీళు రెండు టీ ఎం సి లు అని జూరాలను భారీ ఎత్తిపోతల కు రిసోర్స్ గా వాడలేమని ఇది చాలాసార్లు చెప్పినం అయినా అర్థం కావట్లేదన్నారు. శ్రీశైలం లో అట్టడుగున నీళ్ళు వాడుకునే విధంగా ఏపీ ప్రాజెక్టు లు నిర్మాణం చేపట్టిందని మనం అక్కడి నుండి నీళ్ళు తీసుకుంటాం అంటే వద్దు అంటారని ఆయన వివరించారు. పాలమూరు ప్రాజెక్టు కోసం 27,100 ఎకరాలు భూసేకరణ చేశామని రెండేళ్ల నుండి ప్రాజెక్టు పనులు పడావు పెట్టారని 145 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పంప్ లను ఏర్పాటు చేశామన్నారు. కొడంగల్ నారాయణ పేట కు పాలమూరు రంగారెడ్డి నుండే నీళ్లు పోతాయని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు కి నీళు పోతాయని అంతకంటే ఎక్కువ ఖర్చుతో కొడంగల్ నారాయణ పేట కు నీళ్ళు తీసుకెళ్తా అంటాడన్నారు.
బీఆర్ఎస్ ఉన్నపుడు క్రాప్ హాలీడే పెట్టకుండా నీళ్ళు ఎట్లా ఇచ్చినం అని కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందిగా...నీళ్ళు అడగొచ్చు కదా? ఆయన ప్రశ్నించారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పాలనకు హాలీడే తీసుకోండి.. మీది పనికిమాలిన పాలన అని షాప్ లో ఇవ్వడానికి చేతకాదు.. కానీ యాప్ లో యూరియా ఇస్తాడట అని ఆయన విమర్శించారు.
నది పై ప్రాంతాలు ఎండిపోయిన కింద ప్రాంతాలు బాగుండాలని చెప్పిన ఆంధ్రా పాలకులు అదే నిజం అన్నట్లు పాలించిన మహా పురుషులు ఆంధ్రా పాలకులన్నారు. కల్వకుర్తి పంపులు రెండు వందల ఇరవై రోజులు నడిచాయన్నారు. జూరాల మీద పాలమూరు రంగారెడ్డి పెట్టాలన్న ఆలోచన మూర?మైనదని
ఎవరన్న అది మాట్లాడితే బుద్ధి లేని మాటలు అని ఆధార రహితంగా,పూర్తి భిన్నంగా మాట్లాడిన వారిని ఏమనాలని ఆయన ప్రశ్నించారు. ఏపీ కి 512 టి ఎం సి ,తెలంగాణ కు 299 టీ ఏం సి తాత్కాలిక ఏర్పాటు అని ఏడాది కాలం కోసం ఇచ్చిన వెసులుబాటని ఇవి ఉనికిలో ఉన్నాయని ఎవరు ఒప్పుకున్నది కాదని అధిత్యనాథ్ దాస్ ఏపీ నుండి నీటి వాటా పై సంతకం చేశారని ఎస్ కే జోషి తెలంగాణ నుండి సంతకం చేశారని ఆయన వివరించారు. కేసీఆర్ మరణ శాసనం చేశారని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ కి సలహాదారుగా పెట్టుకున్న అధిత్యనాథ్ దాస్ పెట్టిన సంతకం అని ఆయన్ను అడగండి ప్రెస్ మీట్ పెట్టి చెప్పించండని ఎందుకు సంతకం చేశారో ఆయన్ను అడిగితే చెప్తాడన్నారు.

మంగళవారం,
డిసెంబర్ 23, 2025
నిజాయితి
TGTEL/25/A3750 ... నిజమే ...
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# అంగరంగ వైభవంగా - శ్రీనివాసుని కళ్యాణం



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం గోవింద క్షేత్రంలో శ్రవణా నక్షత్రయుక్త శుభ ముహూర్తంలో కలియుగ దైవం శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతినెల శ్రవణా నక్షత్రయుక్త శుభ ముహూర్థ సమయంలో కళ్యాణం కళ్యాణం మరియు ప్రతి శనివారం పల్లకి సేవ జరుగును కావున భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఆలయ అధ్యక్షులు తీగల సునిద్ర, కార్యదర్శి నాగరాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ రమణకుమార్ జాయింట్ సెక్రెటరీ ప్రశాంత్ కోశాధికారి బాలరాజ్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ పెద్దపులి సుధీర్ బాలకృష్ణ గాజుల సురేష్ లక్ష్మీనరసింహగౌడ్ నాగ శేషు దశరథం తదితరులు పాల్గొన్నారు

# ప్రమాణ స్వీకారం కార్యక్రమాలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి






**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామ సర్పంచ్‌గా గీతా నరసింహ రెడ్డి, తుడుకుర్తి గ్రామ సర్పంచ్‌గా లక్ష్మి కర్ణాకర్ రెడ్డి, గుడిపల్లి గ్రామ సర్పంచ్‌గా అశోక్ రెడ్డి తెల్కపల్లి మండలం గడ్డంపల్లి సర్పంచ్‌గా వెన్నెల, తాడూర్ గ్రామ సర్పంచ్‌గా సంద మల్లయ్య, బిజినపల్లి గ్రామ సర్పంచ్‌గా మిద్దె రాములు, తిమాజీపేట మండలం బావాజీపల్లి గ్రామం సర్పంచ్‌గా ఎన్నికైన లక్ష్మయ్య మరియు ఆయా గ్రామాల పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వారి ఆహ్వానం మేరకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచ్‌లకు, పాలక మండలి సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు మ్మెల్యే వెంట ఉన్నారు.

# ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఒక్క సర్పంచ్‌కే ఉంటుంది

## -ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి

తెల్కపల్లి అంటేనే భూ కబ్జాలు అనే పేరుంది. మీరు గ్రామాన్ని అబివృద్ధి చేసేది తర్వాత కానీ మీరు పదవిలోకి రాక ముందు మీకున్న మంచి పేరును చెడగొట్టుకోకండి. రాజకీయ ప్రమేయం లేకుండా అందరికీ అందుబాటులో ఉండండి. అందరినీ కలుపుకుని సమిష్టి ఆలోచనలతో ముందుకు వెళ్లండి. స్వచ్ఛమైన వాతావరణంలో గ్రామ సభలు నిర్వహించుకునే సంప్రదాయం తీసుకు రండి. ప్రతి అభివృద్ధికి మేము అండగా ఉంటాము. సంబంధం లేని వారికి పెత్తనాలు అప్పజెప్పితే అబాసు పాలవుతారు. మీ అధికారాన్ని మీరే కొనసాగించండి.




**తెల్కపల్లి, డిసెంబర్ 22 (నిజాయితి) :** ప్రతి కుటుంబం యొక్క పూర్తి స్థితిగతులను దగ్గరు నుండి చూసే ప్రత్యక్షమైన ప్రజా సంబంధాలు గ్రామ సర్పంచ్ పదవి నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధికి మాత్రమే ఉంటాయి. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సమస్యను స్వంతంగా పరిశీలించి న్యాయమైన పరిష్కారం చూపించే దిశగా బాద్యతలు నిర్వహించండి. పదవి చేపట్టక ముందు మీకున్న మంచి పేరును కాపాడుకోండి. అందరికీ రాజకీయ వైశమ్యాలకు అతీతంగా అందుబాటులో ఉండండి. మీ గ్రామానికి అవసరమైన అన్ని రకాల అండదండలు మా నుంచి ఎప్పుడూ ఉంటాయి. అని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తెల్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నూతన సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారనాసి శ్రీను, మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమూల్యమైన సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాములు, పర్వతాలు, మార్కెట్ డైరెక్టర్ బలుస శ్రీరాములు, మాజీ సర్పంచ్ మాకం వెంకటేశ్వర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ ఉద్యోగులు తదితర పురప్రముఖులు అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గం

## ఐఎన్‌టియుసి తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ



**అచ్చంపేట, డిసెంబర్ 22 (నిజాయితి):** ఐఎన్‌టియుసి తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు దేశం కొరకు ఎన్నో త్యాగాలు చేసి ఉప్పు సత్యాగ్రహం పెద్ద ఎత్తున ధర్నాలు పెద్ద ఎత్తున రాస్తారోకోలు దేశం మొత్తం కదిలించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన నాయకుడు మహాత్మా గాంధీ గారు అలాంటి మహాత్మా గాంధీ గారు పేరును లేకుండా చేస్తున్నటువంటి బిజెపి గవర్నమెంట్ కు తగిన బుద్ధి చెప్పాలి మహాత్మా గాంధీ వారసులు ఏం చేస్తున్నారు వారసులని చెప్పుకునే వాళ్లు ఎక్కడ వెళ్లింద్రు ఈ ఉద్యమాన్ని ఉధృతంగా చేద్దాం ఈ ఉద్యమాన్ని మహాత్మా గాంధీ పేరును యధావిధిగా కొనసాగించే వరకు ఉద్యమాన్ని ఆపకూడదు బిజెపి పార్టీ దుర్మార్గమైన ఆలోచనతోటి మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి తీవ్రంగా అచ్చంపేట ఐఎన్టీ శిఖండిస్తుంది మా పెద్ద ఏఐసీసీ పిలుపుమేరకు 22వ తారీఖు నాడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది వారి సూచన మేరకు కచ్చితంగా రాబోయే రోజుల్లో ఐ ఎన్ టి యు సి కచ్చితంగా ముందల ఉంటుంది బిజెపి గవర్నమెంట్ రాబోయే రోజుల్లో వంద నోటు 500 నోటు ఈ నోట్ల మీద కూడా గాంధీ ఫోటో లేకుండా చేస్తున్నారు కాబట్టి మహాత్మా గాంధీని కలలుగన్న ఆశయాలు పున ప్రారంభించాలి మహాత్మా గాంధీ పేరును పున ప్రారంభించాలి. డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు ఇచ్చినా గాని కచ్చితంగా ముందల ఉండి విజయవంతం చేస్తాం బిజెపి గవర్నమెంట్ దిగివచ్చి మహాత్మా గాంధీ పేరును పున ప్రారంభించేంతవరకు మా పోరాటం ఆగదని చెప్పి తెలియ పరుస్తున్నాము అచ్చంపేట ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ టౌన్ అధ్యక్షులు గౌస్ బాష టౌన్ ఉపాధ్యక్షులు మౌలానా బల్మూరు మండల అధ్యక్షులు చందు నాయక్, మండల అధ్యక్షులు రామచంద్రయ్య శ్రీరామ్ నాయక్ వెంకటేష్ రఘు మహేష్ రాజు స్వామి గౌడ్ రాములు భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి, డిసెంబర్ 22 (నిజాయితి) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలసి వీసి లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ లో భాగంగా 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియ, అదేవిధంగా 2002 ఓటర్లతో వారి కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ బూత్ స్థాయి అధికారులతో వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. వీసీ అనంతరం తహసీల్దార్లతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వనపర్తి లో ఇప్పటివరకు 48.96 శాతమే పూర్తి చేశారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతిరోజు ప్రతి మండలం నుంచి 100 మందిని మ్యాపింగ్ చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ విషయంపై బూత్ స్థాయి అధికారులకు సూచనలు చేయాలని, 10 శాతం కన్నా తక్కువ ఉన్నవారికి షోకాస్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం ఆదేశించిన ప్రకారం ఓటరు జాబితాలో బ్లర్ గా ఉన్న ఫోటోలను పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించి ఫామ్ 8 ద్వారా ఫోటోలను బిఎల్ఓ లతో అప్డేట్ చేయించే ప్రక్రియను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసిల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ



**వనపర్తి, డిసెంబర్ 22 (నిజాయితి):** డిసెంబర్ 23న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వనపర్తి జిల్లాలో పర్యటించి ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రముఖ కవులు, కళాకారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్ల పై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర గవర్నర్ మంగళవారం మధ్యాహ్నం 4.00 గంటలకు వనపర్తి పట్టణంలోని ఐ.డి. ఒ .సి చేరుకొని పోలీస్ గౌరవ వందనం స్వీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, అభివృద్ధి పథకాల పై రూపొందించిన స్టాళ్ల సందర్శన, మొక్కలు నాటే కార్యక్రమం, ఫోటో సెషన్ లో పాల్గొననున్నందున అందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. వనపర్తి జిల్లా నుండి రాష్ట్ర , జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన ప్రముఖ కవులు, కళాకారులతో గవర్నర్ పరిచయ కార్యక్రమం ఉన్నందున అట్టి కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆర్డీఓ సుబ్రమణ్యం ను ఆదేశించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, కలెక్టరేట్ ఎ. ఒ భాను ప్రకాష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి సర్పంచ్ పెద్ద జీతగాడిలా పనిచేయాలి

▶ప్రతి సర్పంచ్ పెద్ద జీతగాడిలా పనిచేయాలి. ▶సమన్వయంతో పనిచేద్దాం. గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం. ▶గ్రామస్తులందరూ మనవారే పార్టీల కతీతంగా పని చేయండి. ▶ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీంలో సర్పంచులు మీరు

## సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**వనపర్తి, డిసెంబర్ 22 (నిజాయితి) :** గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగా కొలువుతీరిన గ్రామ పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయని గెలిచిన ఓడిన గ్రామంలో అందరు సమానమేనని పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి కొత్త పాలకవర్గం కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ గ్రామాభివృద్ధి కోసం పెద్ద జీతగాడిలా పనిచేసే అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి టీంలో విజయం సాధించిన తొలి సర్పంచ్లు మీరని ప్రభుత్వానికి ఎక్కడ చెడ్డపేరు రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నెల రోజుల్లో గ్రామాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించి గ్రామాలను అద్దంలో తీర్చిదిద్దాలని సర్పంచ్లకు ఎమ్మెల్యే సూచించారు. గ్రామాలకు కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. పెద్ద ఎత్తున అవసరమయ్యే పనులకు ఎమ్మెల్యే నిధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల నుంచి నిధులు రాబట్టి అభివృద్ధి చేసుకుందామని సర్పంచులు గ్రామాలలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఖిల్లా ఘణపురం మండలం లోని రోడ్డుమీద తండా, ఖిల్లా ఘణపురం, సోలిపురం, పెద్దమందడి మండలంలోని వీరాయపల్లి, పామిరెడ్డిపల్లి, చిన్న మందడి,పెద్దమందడి, పెబ్బేరు మండలంలోని తోమాలపల్లి, వై శాఖాపురం, కంచిరావుపల్లి, గ్రామాలలో నిర్వహించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీఎంఆర్డీఏలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి రద్దు టెన్షన్ టెన్షన్



**విశాఖపట్నం, డిసెంబర్ 22:** వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. ఈరోజు (సోమవారం) చిల్డ్రన్స్ ఎరీనాలో వైసీపీలో జాయినింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆ పార్టీ దరఖాస్తు చేసుకుంది. ఇందు కోసం వీఎంఆర్డీఏ అధికారులు కళ్లు మూసుకుని మరీ వైసీపీకి అనుమతి ఇచ్చారు. ఎరీనాలో వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించుకు నేందుకు వారి నుంచి వీఎంఆర్డీఏ రూ.71,300 ఫీజు కూడా కట్టించుకుంది. అయితే చిల్డ్రన్స్ ఎరినాలో పార్టీ కార్యక్రమం నిర్వహించడంపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వీఎంఆర్డీ అధికారులు నాలుక కరుచుకున్న పరిస్థితి.వెంటనే తమ తప్పును తెలుసుకున్న అధికారులు.. చివరి నిమిషంలో అనుమతి లేదని వైసీపీకి తేల్చిచెప్పింది. అంతేకాకుండా ఎవరినీ కూడా లోపలికి రానివ్వకుండా వీఎంఆర్డీఏ సిబ్బంది అడ్డుకుంది. అయితే అప్పటికే వైసీపీ పార్టీ నేతలు, శ్రేణులు వీఎంఆర్డీఏ వద్దకు చేరుకున్నారు. లోపలికి అనుమతించకపోవడంతో గేటు ముందే ఉండిపోయారు. నిన్నటి నుంచి చిల్డ్రన్స్ థియేటర్లో, బయట వైసీపీ ఫ్లెక్సీలు, బ్యానర్లు కడుతున్నప్పుడు అధికారులు కళ్లు మూసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి.అయితే తమ దగ్గర రూ.71,300 ఫీజులు తీసుకొని.. ఇప్పుడు అనుమతి లేదనడం ఎంత వరకు న్యాయం అంటూ వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీఎంఆర్డీఏ గేటు వద్ద భారీగా వైసీపీ శ్రేణులు చేరుకున్నారు. దీంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డికి నోటీసులు



**అమరావతి, డిసెంబర్ 22:** ఐపీఎస్ ఆఫీసర్ అమ్మిరెడ్డికి రాష్ట్ర శాసన మండలి సోమవారం నోటిసులు పంపింది(. ఆయన.. గుంటూరు అర్బన్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కించపరిచేలా ట్వీట్ చేశారనే కారణంతో ఈ నోటీసులు ఇస్తున్నట్టు స్పష్టం చేసింది.శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ( మంగళవారం మధ్యాహ్నం సమావేశం కానుంది. అదే సమావేశంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డి హాజరు కావాలని నోటీసులో పేర్కొంది ప్రివిలేజేస్ కమిటీ.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ నారాయణన్





**తిరుమల, డిసెంబర్ 22:** ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ డా. వి. నారాయణన్ ఇవాళ తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది.ఈ నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.ఇది.. దాదాపు 223 చదరపు మీటర్ల భారీ ఫేజ్డ్ అరే ఆంటెన్నాతో కూడినది. ఈ ఉపగ్రహం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా 4జీ, 5జీ సిగ్నల్స్ అందించి, మొబైల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా రిమోట్ ప్రాంతాలు, సముద్రాలు, ఎడారుల్లో కూడా హై-స్పీడ్ ఇంటర్నెట్, వాయిస్ కాల్స్, వీడియో స్ట్రీమింగ్ సాధ్యమవుతుంది.ఇది న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ద్వారా జరిగే కమర్షియల్ మిషన్. ఇస్రో ఈ ఏడాది ఫుల్ బిజీగా ఉంది. చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్లతో పాటు కమర్షియల్ లాంచ్‌లు కూడా పెరుగుతున్నాయి. ఈ మిషన్ విజయవంతమై భారత్ స్పేస్ సెక్టార్‌లో మరింత బలోపేతం అవుతుందని అంచనా.

# వైసీపీకి మరో షాక్ వివాదాస్పద ఫ్లెక్సీపై కేసు నమోదు



**ఏలూరు జిల్లా, డిసెంబర్ 22:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలో వైసీపీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదాస్పదంగా మారింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీనిపై వెంటనే చర్యలు తీసుకున్న పోలీసులు వైసీపీకి చెందిన పలువురు నేతలపై కేసు నమోదు చేశారు. ద్వారకాతిరుమల మండలం రామసింగవరంలో మాజీ సీఎం వైఎస్ జగన్ బర్త్‌డే సందర్భంగా వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.ఫ్లెక్సీలో అభ్యంతరకర వ్యాఖ్యలు ఉండటంతో దాన్ని తీసివేయాలని స్థానికులు కోరారు. అయితే వైసీపీకి చెందిన నేతలు ఫ్లెక్సీని తీయకపోవడమే కాకుండా బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. స్థానికుల ఫిర్యాదుతో వైసీపీకి చెందిన ఏడుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్లెక్సీ వివాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.కాగా.. తమ అధినేత పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు బీభత్సం సృష్టించారు. వివాదాస్పద వ్యాఖ్యలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు, మూగజీవాలను బలి ఇచ్చి వాటి రక్తంతో జగన్ ఫ్లెక్సీలకు అభిషేకాలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2029లో రప్పా రప్పా అని.. మ్యాజిక్ ఫిగర్ దాటిన వెంటనే గంగమ్మ జాతరే అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రోడ్లపై అరపులు, కేకలతో భయానక వాతావరణం సృష్టించారు.

# వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాలి



**పశ్చిమగోదావరి, డిసెంబర్ 22:** భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. (సోమవారం) ఉండి బైపాస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ఈ సందరరేగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర? చుతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందరరేగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ్ళు వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.కాగా.. భీమవరంలో అటల్ - మోదీ సుపరిపాలన బైక్ ర్యాలీ నిర్వహించారు. విస్సాకోడేరు వంతెన వద్ద నుండి ఉండి బైపాస్ రోడ్డు వరకూ బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష?రాజు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిటిషన్ మీద సానుకూలంగా స్పందించిన ఢిల్లీ హైకోర్టు



**ఢిల్లీ, డిసెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. తన వ్యక్తిగత హక్కులు, గౌరవానికి భంగం కలగకుండా చూడాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ మీద ఇవాళ విచారణ జరిగింది. తన అనుమతి లేకుండా తన పేరు, చిత్రం, గొంతు, ఇంకా వ్యక్తిత్వానికి సంబంధించిన అంశాలను వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుకోకుండా నిరోధించాలని పవన్ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది జె. సాయి దీపక్ వాదనలు వినిపించారు.సోషల్ మీడియా వేదికలు, ఈ-కామర్స్ సైట్లు, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో తన ప్రతిష్టను దిగజార్చేలా లేదా తన అనుమతి లేకుండా తన ఇమేజ్‌ను వాడుకుంటున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక కీలక రాజ్యాంగ పదవిలో ఉన్నందున, తన వ్యక్తిత్వానికి భంగం వాటిల్లడం వల్ల తన ప్రజా జీవితంపై ప్రభావం పడుతుందని పవన్ కళ్యాణ్ తన పిటిషన్ లో కోర్టుకు వివరించారు.దీంతో.. 2021 ఐటీ నిబంధనల ప్రకారం, అభ్యంతరకర కంటెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోర్టు సంబంధిత సంస్థలను ఆదేశించింది. పవన్ కళ్యాణ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ, సంబంధిత సోషల్ మీడి యా సంస్థలు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లకు నోటీసు లు జారీ చేసింది. పవన్ కళ్యాణ్ ప్రమేయం లేకుండా ఆయన ఇమేజ్‌ను వాడుతున్న లింకులను తొలగించాలని కూడా కోర్టు సూచిం చినట్లు సమాచారం.ఒక ప్రముఖ వ్యక్తికి సంబంధించి వారి పేరు, గొంతు, సంతకం లేదా ముఖచిత్రాన్ని వారి అనుమతి లేకుండా ఇతరులు వాణిజ్యపరంగా వాడుకోకుండా ఉండే హక్కు నే 'పర్సనాలిటీ రైట్స్' అంటారు. గతంలో అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ వంటి అగ్ర నటులు కూడా ఇటువంటి హక్కుల కోసం కోర్టులను ఆశ్రయించి సానుకూల ఉత్తర్వులు పొందారు.

# మేం అలా చేస్తే మీరు రోడ్డు మీద తిరుగుతారా




**ప్రకాశం, డిసెంబర్ 22 :** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సందరరేగా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ.. వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ బాధ్యతారహితమైన ప్రతిపక్షంగా తయారైందని వ్యాఖ్యలు చేశారు. చిన్నపిల్లలతో రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. మేక తలలు నరికి రక్తాభిషేకాలు చేయిస్తూ నేర ప్రవృత్తిని పెంపొందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ కాపాడడం పోలీసులకు ఒక ఎత్తైతే... రౌడీ మూకలను కంట్రోల్ చేయటం సవాలుగా మారిందని అన్నారు.పీపీపీ విధానంలో భాగస్వామ్యమైన వారిని అరెస్టు చేస్తామని జగన్ మాట్లాడటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పారని... రాబోయే ఎన్నికల్లో కూడా వైసీపీకి బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. గతంలో గంజాయి హబ్‌గా ఉన్న ఏపీని గంజాయి రహితంగా మార్చేందుకు ఈగల్ టీం ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి వద్దని గత ప్రభుత్వంలో ఏ ఒక్క కార్యక్రమానికైనా జగన్ హాజరయ్యారా అని ప్రశ్నించారు. గంజాయి సాగుని జీరోకు తీసుకువచ్చామని తెలపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా పట్టుకుని కేసులు పెడుతున్నా మన్నారు. రౌడీమూకల ఆటలు కూడా కట్టడి చేస్తామని వెల్లడించారు.వైసీపీ నాయకులు ఎవరిపైనా తాము కక్షలు పెట్టుకోలేదని.. తాము కక్ష సాధిం పుకు పాల్పడితే వైసీపీ నాయకులు రోడ్డుపై తిరుగుతారా అని నిలదీశారు. బాధ్యతాయుతంగా పని చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదనిహోంమంత్రి అనిత వ్యాఖ్యలు చేశారు.

# వైసీపీలో మరో సంక్షోభం వరుస రాజీనామాల కలకలం



**పల్నాడు జిల్లా, డిసెంబరు22 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ఎన్నో రోజులుగా అంతర్గతంగా కొనసాగుతున్న వర్గ విభేదాలు ఇప్పుడు బహిరంగంగా బయట పడటంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ కీలక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పదవుల్లో ఉన్న నేతలు ఒకరి తర్వాత ఒకరు రాజీనామాలు చేయడంతో వైసీపీలో తీవ్ర కలకలం నెలకొంది.ఈ పరిణామాలకు కేంద్రబిందువుగా సత్తెనపల్లి ఇన్‌చార్జి గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి వ్యవహారం మారినట్లు సమాచారం. మాజీ మంత్రి, వైసీపీ అగ్రనేత అంబటి రాంబాబు వర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టి, పార్టీని ఏకపక్షంగా నడుపుతున్నారని ఆరోపిస్తూ పలువురు నేతలు బహిరంగంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అసంతృప్తి చివరికి రాజీనామాల రూపంలో ఒక్కసారిగా బయటపడింది.సత్తెనపల్లి రాజకీయాల్లో అంబటి రాంబాబు వర్గానికి గణనీయమైన పట్టుందని ఆయన వర్గం చెబుతోంది. గతంలో వైసీపీని బలోపేతం చేసిన తమ వర్గాన్ని ప్రస్తుతం పూర్తిగా పక్కన పెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ నిర?యాల్లో తమను సంప్రదించడం లేదని, స్థానిక కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, కేవలం ఒక వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారని అసంతృప్త నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి నాయకత్వం ఏకపక్షంగా మారిందని, పార్టీ శ్రేణుల్లో సమన్వయం లేకుండా పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మండల, గ్రామస్థాయి నాయకులను పూర్తిగా విస్మరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ అంతర్గత విభేదాలకు పరాకాష్టగా వరుస రాజీనామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ సత్తెనపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్న రావిపాటి పురుషోత్తం తన పదవికి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే మండల అధ్యక్షుడే తప్పుకోవడం తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది.రాజీనామాలతో పెద్ద దెబ్బ.అలాగే, సత్తెనపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు నాగేశ్వరమ్మ కూడా తన పదవికి రాజీనామా చేశారు. జిల్లా స్థాయి ప్రజాప్రతినిధి రాజీనామా చేయడం పార్టీకి పెద్ద దెబ్బగా మారింది. కేవలం స్థానిక నేతలే కాకుండా, రాష్ట్రస్థాయి పదవుల్లో ఉన్నవారు కూడా రాజీనామాలు చేయడం పార్టీకి మరింత ఇబ్బందికరంగా మారింది. వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జయపాల్ తన పదవికి రాజీనామా చేయడం సంచలనంగా మారింది.రాజుపాలెం మండలానికి చెందిన ఎంపీపీ తెలుకుట్ల రాజేశ్వరి రాజీనామా చేయడం కూడా రాజకీయంగా కీలకంగా మారింది. మండల పరిషత్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడంతో మండల స్థాయిలో పార్టీ బలం దెబ్బతినే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజుపాలెం మండలంలో గ్రామస్థాయి నాయకత్వం కూడా కుదేలవుతోంది. ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యుడు భద్రరెడ్డి రాజీనామా చేయగా, గణపవరం-1 ఎంపీటీసీ మంచు నందనం కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయం గ్రామస్థాయి ఫ్యాన్ పార్టీ కార్యకర్తల్లో తీవ్ర నిరాశను కలిగిస్తోంది.

# సైబర్ క్రైం సీఐకే సైబరాసురుల టోకరా టీటీడీ దర్శనం పేరిట రూ.1.62 లక్షలు కాజేత



**తిరుమల:** సైబర్ మోసాలపై దర్యాప్తు చేస్తున్న పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కే సైబర్ నేరస్థులు టోకరా వేశారు. తిరుపతిలో దర్శనం, వసతి కోసం ఏర్పాట్లు చేయడానికని చెప్పి రూ.1.62 లక్షలు వసూలు చేశారు. రాచకొండ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాల ప్రకారం, ఇదే స్టేషన్‌లో పని చేస్తున్న ఇన్‌స్పెక్టర్‌కు నవంబర్ 16న గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. తాను రిటైర్డ్ అదనపు ఎస్పీ నరసింహా రెడ్డినని తనకు తాను పరిచయం చేసుకున్నాడు. తన కుమారుడు లోకేశ్ బ్యాంకు ఖాతా ఫ్రీజ్ అయ్యిందని, దాన్ని డీఫ్రీజ్ చేయాలని కోరాడు. లోకేశ్ స్టేషన్‌కు వచ్చి వివరాలు ఇస్తే పరిశీలిస్తానని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఈ సాయం చేస్తే మీరు ఎప్పు డైనా తిరుమలకు వచ్చి ఒక్క ఫోన్ చేస్తే చాలు దర్శనం, వసతి అన్ని ఏర్పాట్లు తాను చూసుకుంటానని నమ్మించాడు. ఇదే విష యాన్ని మాటల సందర్భంలో ఇన్‌స్పెక్టర్ మ్యూజిక్ టీచర్ అయిన తన భార్యకు చెప్పారు.డబ్బులు చెల్లించినా - టికెట్లు లేవు : ఆ తర్వాత కొన్ని రోజులకు తన భార్య అడిగిందని తిరుమలలో జరిగే నాదనీరాజనంలో పాల్గొనేందుకు సహాయం చేయాలని నరసింహారెడ్డి అని పరిచయం చేసుకున్న వ్యక్తికి సదరు ఇన్‌స్పె క్టర్ ఫోన్ చేశారు. మీకు ఏ రోజు వీలవుతుందని అడిగి మరీ డిసెంబరు 21వ తేదీని ఖరారు చేశాడు. దాంతో పాటు తిరుమ లలో దర్శనం, వసతి ఏర్పాట్లు కూడా చేయాలని అడగడంతో సరేనన్నాడు. ప్రొటోకాల్ దర్శనం, వసతికి ఏర్పాట్లు పూర్తయ్యా యని రూ.1.62 లక్షలు ఇవ్వాలని అడిగాడు. ఇన్‌స్పెక్టర్ వెంటనే ఆ డబ్బును చెల్లించారు. దానికి సంబం ధించిన టికెట్లు పంపించమంటే ఇదిగో అదిగో అంటూ వాయి దాలు వేస్తూ తప్పించుకోవడం ప్రారంభించాడు. అనుమానం వచ్చిన ఇన్‌స్పెక్టర్ తిరుమలలోని తన బ్యాచ్‌కు చెందిన పోలీస్ అధికారులను విచారించగా, తితిదేలో రిటైర్డ్ అదనపు ఎస్పీ నరసింహారెడ్డి పేరుతో ఎవరూ లేరని తెలియడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.తమ యాప్‌లను అప్‌డేట్ చేయాలంటూ : గూగుల్ క్రోమ్ బ్రౌజర్ లోపాలు, వాట్సప్ ఖాతా టేకోవర్ వంటి పద్ధతుల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజల్ని లక్ష్యంగా చేసుకొంటున్నట్లు అధికారులు తెలిపారు.

# మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో కూటమికి భారీ విజయం




**మహారాష్ట్ర :** మహారాష్ట్రలో నిన్న ఆదివారం జరిగిన ఎన్నికల్లో మహాయుతి కూటమి(బీజేపీ, శివసేన,ఎన్‌సీపీ) 288 మున్సిపల్ కౌన్సిల్స్, నగర పంచాయతీలకు జరిగిన పోటీలో కూటమి 207 స్థానిక సంస్థల అధ్యక్ష పదవులు గెల్చుకుంది. అంటే దాదాపు 70 శాతం విజయాన్ని కైవసం చేసుకుంది. మహావికాస్ అఘాడియా (ఎంవిఏ, కాంగ్రెస్, శివసేన ఎన్సీపీ శరత్ పవార్) సమిష్టిగా పోరాడినా 44 స్థానాలకే పరిమితం అయ్యింది. కూటమి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నగర పంచాయతీలలో పట్టు నిరూపించుకుంది. రాబోయే అసెంబ్లీ లేదా ఇతర ప్రధాన ఎన్నికలకు ముందు ఈ మున్సిపల్ కౌన్సిల్ ఫలితాలు ఒక సెమీ ఫైనల్ లాంటివి అంటారు.బీజేపీ 117 మున్సిపల్ అధ్యక్ష పదవులు గెల్చుకుంటే, శివసేన 53, ఎన్సీపీ 37 పదవులు గెల్చుకున్నాయి. కాంగ్రెస్ 28, ఎన్సీపీ() 7,శివసేన () 9 స్థానాలను గెల్చుకుంది. ఎన్నికల సంఘంలోని నమోదైన పార్టీలు 4 స్థానాలు గెలుచుకోగా, 23 మున్సిపల్ అధ్యక్ష స్థానాలు గుర్తింపు లేని రిజిస్టర్డ్ పార్టీలకు దక్కాయి. 5 స్థానాలను స్వతంత్ర అభ్యర్థులు గెల్చుకున్నారు. ఇంత గొప్ప ఘన విజయాన్ని అందించిన మహారాష్ట్ర ఓటరు మహాశయులకు ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్ హిందూ దేశం రాజ్యాంగ ఆమోదం అవసరం లేదు



**కోల్‌కతా :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం ఇప్పటికే హిందూ దేశమని . దానికి రాజ్యాంగ ఆమోదం అవసరం లేదని వ్యాఖ్యానించారు. కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.. దీనికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమా? భారత్ హిందూ దేశం అన్నది కూడా అలాంటి సత్యమే. హిందుత్వ భావజాలాన్ని విశ్వసించే ఆర్ఎస్ఎస్.. భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి పార్లమెంటు చట్టాన్ని సవరించాలా..? వద్దా..? అనే దాని గురించి పట్టించుకోదు. ఎందుకంటే మేము హిందువులం. మన దేశం హిందూ దేశం. రాజ్యాంగ పీఠికలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అభ్యంతరం లేదు. భారతదేశాన్ని మాతృభూమిగా భావించి, భారతీయ సంస్కృతిని గౌరవించి, ఇక్కడి పూర్వీకుల వారసత్వాన్ని గౌరవించే వ్యక్తి ఉన్నంత వరకూ భారత్ హిందూ దేశంగానే ఉంటుంది. ఎందుకంటే హిందుస్థాన్ అనేది పుట్టుకతోనే హిందూ దేశం. ఇది సత్యం' అని వ్యాఖ్యానించారు.

# బీజేపీకి విరాళంగా రూ.6654 కోట్లు 68 శాతం పెరిగిన డొనేషన్లు



**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో భారీ మొత్తం విరాళాలుఅందాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6654 కోట్లు ఆ పార్టీకి విరాళంగా అందినట్లు తెలుస్తోంది. సభ్యత్వం రికార్డుల ఆధారంగా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ నిలిచింది. లోక్‌సభ ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఆ పార్టీకి గత ఏడాదితో పోలిస్తే 68 శాతం విరాళాలు పెరిగినట్లు ఎన్నికల సంఘం రిపోర్టులో తెలిసింది. డిసెంబర్ 8వ తేదీన ఆ నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఈసీ వెబ్‌సైట్‌లో ఆ రిపోర్టు ఉన్నది. 20 వేల కన్నా ఎక్కువ విరాళం అందుకున్న పార్టీ వివరాలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో వెల్లడించారు.ఆ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 30, 2025 వరకు విరాళాలు ముట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఏపీ, ఒడిశా, జమ్మూకశ్మీర్, హర్యానా, జార?ండ్,మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి 3967 కోట్లు విరాళంగా అందాయి. అయితే ఈసారి మాత్రం ఆ విరాళాలు 68 శాతం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. బీజేపీకి వచ్చిన డోనేషన్లలో సుమారు 40 శాతం విరాళాలు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి వచ్చినట్లు తేల్చారు. ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ 2180 కోట్ల విరాళం అందజేయగా, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ 757 కోట్లు, న్యూ డెమోక్రాటిక్ ఎలక్టోరల్ ట్రస్టు 150 కోట్లు డోనేట్ చేశాయి. ఇక ఇతర ట్రస్టుల నుంచి సుమారు 3112.5 కోట్లు బీజేపీకి విరాళంగా వచ్చినట్లు తెలిసింది.సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సుమారు వంద కోట్లు విరాళం ఇచ్చింది. రుంగ్తా సన్స్ ప్రైవేటు సంస్థ 95 కోట్లు, వేదాంత 67 కోట్లు, మాక్రోటెక్ డెవలపర్స్ 65 కోట్ల, బజాజ్ గ్రూపు కంపెనీలు 65 క్ట్లోల, డిరైవ్ ఇన్వెస్టిమెంట్స్ సుమారు 50 కోట్లు విరాళం ఇచ్చాయి. మలాబార్ గోల్డ్ 10 కోట్లు, కళ్యాణ్ జ్యులర్స్ 15 కోట్లు, హీరో గ్రూపు 23 కోట్లు, దిలీప్ బిల్డ్‌ఐకాన్ గ్రూపు 29 కోట్లు, ఐటీసీ లిమిటెడ్ 35 కోట్లు, వేవ్ ఇండస్ట్రీస్ 6 కోట్లు, జిరోదా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 1.5 కోట్లు విరాళం అందజేశాయి.

# దో నమోనే యోగి ఆదిత్యనాథ్ వర్సెస్ అఖిలేశ్ యాదవ్



**లక్నో:** యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన వ్యాఖ్యలకు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ కౌంటర్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో కొడైన్ దగ్గు మందుపై వేసిన ఓ ప్రశ్నకు ఇవాళ సీఎం యోగి ఆదిత్యనాథ్ బదులిస్తూ దేశంలో ఇద్దరు నమోనా వ్యక్తలు ఉన్నారని, ఒకరు ఢిల్లీ, ఒకరు లక్నోలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆ ఇద్దరూ చర్చలు జరుగుతున్న సమయంలో దేశం విడిచి వెళ్తారని యోగి ఆరోపించారు. ఆయన తన వ్యాఖ్యల్లో పరోక్షంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్‌ను ఉద్దేశించినట్లుగా ఉన్నది..విధానసభలో సీఎం యోగి చేసిన వ్యాఖ్యలకు సమాజ్‌వాదీ నేత అఖిలేశ్ తన ఎక్స్ అకౌంట్‌లో కౌంటర్ ఇచ్చారు. సీఎం యోగి వ్యాఖ్యలను తిప్పికొట్టారు. బీజేపీలో అంతర్గతంగా సమస్యలు ఉన్నాయని, లక్నోలో ఉన్న యోగి, ఢిల్లీలో ఉన్న ప్రధాని మోదీ మధ్య సఖ్యత సరిగా లేదని, ఆ విషయాన్ని సీఎం యోగి తన వ్యాఖ్యల్లో చెప్పినట్లు అఖిలేశ్ ఆరోపించారు. వందల కోట్ల దగ్గుమందు వ్యాపారం జరిగిందని, వందల సంఖ్యలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాజ్‌వాదీ పార్టీ ఆరోపించింది. అయితే ఆ ఆరోపణలను బీజేపీ కొట్టిపారేసింది.

# శాంతి బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర




అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియాబిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. 'శాంతి' బిల్లుకు ఇటీవల రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌర అణు రంగాన్ని నియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తి చట్టం, 2010 నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి.కొత్త చట్టం ప్రకారం.. ప్రైవేట్ కంపెనీలుసహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం, థోరియం() వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన, పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలు నిర్వహిస్తాయి.ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం.. అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా.. ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేంద కు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా అన్నారు మోదీ.

# మావోయిస్టులకు మరో భారీ దెబ్బ



**రాయ్‌పూర్, డిసెంబర్ 22:** ఆపరేషన్ కగార్‌తో కకావికలమైన మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశాయి. తద్వారా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్రను అవి భగ్నం చేశాయి. సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలతోపాటు పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులు అక్రమంగా నిర్వహిస్తున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని అవి గుర్తించాయి. అందులోని భారీ ఆయుధాలు, సింగిల్ షాట్ రైఫిల్స్, డిటోనేటర్లు, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నాయి. అలాగే భద్రతా దళాలే లక్ష్యంగా బాంబుల తయారీకి సంబంధించిన మెటీరియల్‌ను సైతం భద్రతా బలగాలు, పోలీసులు పేల్చేశారు. 2026, మార్చి మాసంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కేంద్ర భద్రతా బలగాలతోపాటు ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతోన్న వరుస ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వందల సంఖ్యలో మావోయిస్టులను భద్రతా బలగాలు అరెస్ట్ చేశాయి. ఇక జార?ండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. వారికి రివార్డు అందజేసి.. జన జీవన స్రవంతిలో కలవాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి.

# ఎస్‌ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యంపై దాడి ఈసీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు



**పశ్చిమ బెంగాల్ :** 1.5 కోట్ల ఓటర్ల పేర్లు తొలగించే యత్నం? బీజేపీ లక్ష్యం పశ్చిమ బెంగాల్ లో దాదాపు 1.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడమేనని మమతా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ప్రయత్నమని విమర్శించారు. ఓటు హక్కును లాక్కోవడం అంటే ప్రజల స్వరం నొక్కివేయడమేనని ఆమె అన్నారు. అసోంలో ఎన్నికలు ఉన్నప్పటికీ అక్కడ ఎందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించలేదని మమతా ప్రశ్నించారు. ఎన్నికలు జరిగే అసోంలో ఎస్‌ఐఆర్ అవసరం లేదంటారా? మరి బంగాల్?లో మాత్రమే ఎందుకు తొందర? అని ఈసీ తీరుపై ఆమె అనుమానం వ్యక్తం చేశారు.బయట నుంచి ప్రజలను తీసుకొస్తున్నారా?బీజేపీ రాష్ట్రంలోకి బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని మమతా ఆరోపించారు. "నిన్న బర్ధ్వాన్‌లో బీహార్ రిజిస్ట్రేషన్ ఉన్న 50 మోటార్ బైకులు డెలివరీ అవుతుండటం నేను చూశాను. ఎన్నికల కోసం బయటి నుంచి జనాలను ఇక్కడికి తీసుకురావాలని చూస్తున్నారు" అని ఆమె అన్నారు. ఎస్‌ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం సరికాదని, వారు రెండో దశ ధ ృవీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని అన్నారు.బీఎల్ఏలకు మమతా సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా పరిశీలకులను నియమించడం కూడా ప్రజాస్వామ్య విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని టీఎంసీ బూత్ లెవల్ ఏజెంట్లకు మమతా సూచించారు. అందరు బీఎల్ఏలు ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, బ్లాక్ అధ్యక్షులతో సంప్రదింపులు జరపాలని, ఏ చిన్న తప్పిదం జరిగినా వెంటనే పార్టీకి తెలియజేయాలని ఆదేశించారు మమతా బెనర్జీ.మరోవైపు, బంగాల్?లో ఎన్నికల సంఘం 58 లక్షల ఓట్లనుస ఇటీవల తొలగించింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ అధికారులు విడుదల చేశారు. పేర్లు తొలగించిన ఓటర్లలో 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని, 12 లక్షల మంది తప్పిపోయారని, 1.38 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇతర కారణాలతో మరో 57 వేల మంది పేర్లను తొలగించినట్లు తెలిపారు.వచ్చే శాసనసభ ఎన్నికల ద ృష్ట్యా రాష్ట్రంలో సర్ పనులను నవంబరు 4న ప్రారంభించారు. ఈ పనులకు మొదట నెల మాత్రమే గడువు విధించగా తర్వాత వారం రోజులు, మరోసారి 3 రోజులు గడువును పొడిగించారు. ఈ మేరకు ఇటీవల పనులు ముగిశాయి. ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడంతో నేటినుంచి జనవరి 17 వరకు వీటిలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలపడానికి ఓటర్లకు అవకాశం ఇవ్వనున్నారు. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 2026లో ప్రచురిస్తారు.

# భయపడి కాదు అందుకే దేశం వీడి వచ్చా



**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని.. దేశంలో హింస సర్వసాధారణ విషయంగా మారిపోయిందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా మండిపడ్డారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం.. దేశంలో శాంతిభద్రతలను కాపాడటంలో పూర్తిగా విఫలమైందని, అల్లర్లను అదుపు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉందని ఆమె ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఆమె ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఈ మెయిల్ ఇంటర్వ్యూలో.. ఆమె బంగ్లాదేశ్ ప్రస్తుత స్థితిగతులపై విస్తుపోయే విషయాలను వెల్లడించారు. అలాగే తాను దేశం ఎందుకు వీడారో కూడా క్లారిటీగా చెప్పేశారు.జులైలో జరిగిన ఆందోళనల్లో కీలక పాత్ర పోషించిన రాజకీయ కార్యకర్త షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య దేశంలో కొత్త హింసాకాండకు తెరలేపిందని హసీనా పేర్కొన్నారు. "ఈ దారుణ హత్య యూనస్ పాలనలో పెచ్చుమీరిన అరాచకత్వానికి నిదర్శనం. దేశం అంతర్గతంగా అస్థిరతకు గురవడమే కాకుండా.. పొరుగు దేశాలతో ఉన్న సంబంధాలు కూడా దెబ్బతింటున్నాయి. మైనారిటీలపై దాడులు, అరాచకాలు చూస్తుంటే అంతర్జాతీయ వేదికపై బంగ్లాదేశ్ విశ్వసనీయత కోల్పోతోంది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారుతీవ్రవా దులకు అడ్డాగా బంగ్లాదేశ్ యూనస్ ప్రభుత్వం తీవ్రవాదులకు మద్దతు ఇస్తోందని హసీనా తీవ్ర ఆరోపణలు చేశారు. జైల్లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాదులను విడుదల చేయడం, రాడికల్ సంస్థ జమాతే ఇస్లామీపై నిషేధం ఎత్తివేయడం వంటి నిర్ణయాలు దేశ సెక్యులర్ మూలాలను దెబ్బతీస్తున్నాయని ఆమె విమర్శించారు. "యూనస్ రాజకీయ నాయకుడు కాదు, దేశాన్ని పాలించే అనుభవం ఆయనకు లేదు. తీవ్రవాదులు ఆయనను ఒక ముసుగులా వాడుకుంటున్నారు. క్యాబినెట్‌లో సైతం తీవ్రవాద భావజాలం ఉన్నవారికి చోటు కల్పించడం దక్షిణ ఆసియా సుస్థిరతకే ప్రమాదం" అని హెచ్చరించారు.

# ఆపరేషన్ సిందూర్‌లో మమ్మల్ని ఆదుకుంది అదే



**ఇస్లామాబాద్:** పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాక్ గడగడలాడింది. చివరకు కాళ్లబేరానికి వచ్చి కాల్పుల విరమణను ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో పాక్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడుల సందర్భంగా తమకు దైవిక సాయం అందిందని వ్యాఖ్యానించారు. ఆ అనుభూతి తమకు కలిగిందని కూడా చెప్పుకొచ్చారు. ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన జాతీయ ఉలేమా కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తూ మునీర్ ఈ కామెంట్స్ చేశారు. తాజాగా వెలుగులో కొచ్చిన ఈ కామెంట్స్ ప్రస్తుతం సంచలనంగా మారాయి. 'ఆ దైవిక సాయాన్ని మేము అనుభూతి చెందాము' అని ఆయన అన్నారుఈ సందర్భంగా తాలిబాన్ల గురించి కూడా మునీర్ ప్రస్తావించారు. వారికి పాకిస్థా న్ కావాలో లేక ఉగ్ర సంస్థ టీటీపీ కావాలో నిర్ణయించుకోవాలని అన్నారు. సరిహద్దు మీదుగా చొరబడుతున్న ఉగ్రవాదులు అంద రూ అఫ్గాన్ జాతీయులేనని అన్నారు. 'టీటీపీ దళాల్లో చేరుతున్న వారిలో 70 శాతం మంది అఫ్గానీలే. మరి పాకిస్థానీ చిన్నారుల రక్తాన్నీ అఫ్గానీలు కళ్ల చూస్తున్నట్టే కదా' అని అన్నారు. కాబట్టి పాక్ కావాలో టీటీపీ కావాలో అఫ్గానిస్థాన్ తేల్చుకోవాలని అన్నారు. ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ దాడికి ప్రతీకారంగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ తరువాత వరుసగా నాలుగు రోజుల పాటు పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌తో పాటు పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై భారత్ భీకర దాడులు చేసి కోలుకోలేని దెబ్బకొట్టింది. చివరకు బెంబేలెత్తిన పాక్ భారత్ ముందు కాల్పుల విరమణ ప్రతిపాదనను తెచ్చింది. అయితే, భారత్, పాక్ మధ్య రాజీ కుదిర్చింది తానేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటిం చుకున్నారు. పాక్ కూడా ట్రంప్ మాటనే వల్లెవేసింది. అయితే, ఈ వివాదంలో ఇతరుల జోక్యం లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ ముందుగా శాంతి ప్రతిపాదన తెచ్చిందని పేర్కొంది.

# మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు గాదె ఇన్నయ్యను అరెస్టు చేసిన ఎన్ఐఏ

హైదరాబాద్ : పీపుల్స్‌వార్ మాజీ నేత, సామాజిక కార్యకర్త, భారత్ బచావో ప్రధాన కార్యదర్శి, గాదె ఇన్నయ్య ఎలియాస్ ఇన్నారెడ్డి(64)ని ఎన్ఐఏ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మావోయిస్టు విప్లవాన్ని కొనసాగించేలా ప్రేరేపిస్తున్నారనే ఆరోపణలతో హైదరాబాద్ ఎన్ఐఏలో ఆయనపై బీఎన్ఎస్ (భారత న్యాయ సంహిత 152 సెక్షన్, యూఏ(పీ)యాక్ట్(ఉపా చట్టం) 1967 సెక్షన్లు 13, 39 కింద నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేసినట్లుగా ప్రకటించారు. హైదరాబాద్ ఎన్ఐఏ(జాతీయ దర్యాప్తు సంస్థ) డీఎస్పీ కాకి రాహుల్‌తేజ నేతృత్వంలో 20 మందితో కూడిన బృందం ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం రేగడితండా గ్రామశివారులోని టీబీ తండాలో ఇన్నయ్య దంపతులు నిర్వహిస్తున్నటువంటి 'మా ఇల్లు ప్రజాదరణ అనాథాశ్రమానికి చేరుకుంది. దీంతో అక్కడ ఉన్న సిబ్బంది ప్రశ్నించగా తాము పోలీసులమని ఇన్నయ్యతో మాట్లాడాలని చెప్పారు. అక్కడే ఉన్న గాదె ఇన్నయ్యను అదుపులోకి తీసుకుని ఆయన వద్ద ఉన్న మూడు మొబైల్? ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 14 రోజుల రిమాండ్ : ఎన్ఐఏ పోలీసులు దాదాపు రెండు గంటలపాటు ఆశ్రమంలో సోదాలు చేయడంతోపాటు ఇన్నయ్యను విచారించారు. అనంతరం ఆయనను అరెస్ట్ చేస్తున్నట్లుగా ప్రకటించి మెమోను ఆయన భార్యకు అందించారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కేసుల స్పెషల్? కోర్టులో హాజరుపరచగా ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ అరెస్ట్‌ను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ




తెలంగాణ కార్యదర్శి పోటు రంగారావు, పూర్వ విప్లవ విద్యార్థుల వేదిక కన్వీనర్ సాంబమూర్తి వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. వికల్ప్‌ది బూటకపు ఎన్‌కౌంటర్ అని వారు అనుమానం వ్యక్తం చేసినందుకు ఉపా చట్టం కింద అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని వివరించారు. వికల్ప్ అంత్యక్రియల సభలో ప్రసంగం నేపథ్యం : ఇన్నయ్య గతంలో పీపుల్స్‌వార్‌లో దాదాపు 20 సంవత్సరాల పాటు క్రియాశీలకంగా పనిచేసి జనజీవన స్రవంతిలో కలిశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెరాసలో క్రియాశీలపాత్ర పోషించి అనంతరం విభేదాలతో పార్టీ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం రేగడితండా శివారులో ఓ అనాథాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇటీవలే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కట్ట రాంచంద్రారెడ్డి ఎలియాస్ వికల్ప్ అంత్యక్రియల్ని ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా కొహెడ మండలంలోని తీగలకుంటపల్లిలో నిర్వహించారు. అంత్యక్రియల అనంతరం నిర్వహించిన సభలో ఇన్నయ్య ప్రసంగించారు. అది ఓ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రసారమైంది. దీంతో మావోయిస్టు పార్టీకి మద్దతు ఇవ్వడాన్ని ప్రోత్సహించారని, మావోల కార్యకలాపాల్ని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉన్నారని చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవిధంగా, విప్లవాన్ని కొనసాగించేలా అక్కడి సమూహాన్ని ప్రేరేపించారంటూ జాతీయ దర్యాప్తు సంస్థ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే ఆదివారం ఆయన్ని అరెస్ట్ చేసినట్లుగా తెలిసింది. ఎన్ఐఏ న్యాయస్థానం వద్ద ఇన్నయ్య భార్య పుష్ప మీడియాతో మాటాడుతూ "సంతాపసభలో మాట్లాడినందుకు అరెస్ట్ చేశారు. మాటాడటమే తప్పు అంటే ఎలా? ఆశ్రమం నిర్వహణ మా ఇద్దరిపైనే ఆధారపడింది. తొందరంగా విడుదల చేయాలని కోరుతున్నాం" అని కోరారు."ఓ యూట్యూబ్ ఛానెల్‌లో మావోయిస్టు పార్టీకి మద్ధతు తెలుపుతున్నట్లు, మావోయిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లుగా గాదె ఇన్నయ్య మాట్లాడిన వీడియో ప్రకారం మేము అరెస్టు చేస్తున్నామని అధికారులు చెప్పారు. ఆ ఇంటర్వ్యూ ఇచ్చి రెండు మూడు నెలలైంది. ఈ రోజు ఆదివారం కావడంతో కోర్టు ఉండదనే కారణంతోనే అరెస్టు చేశారు. సుమారు నలభై యాభై మంది పదికార్లలో వచ్చి అతడు పారిపోతాడేమోనని చుట్టూ పెట్టారు. ప్రజల మనిషి ఎటూ పోడూ. తల్లిలాంటి పార్టీపైన ఎంతో కొంత ప్రేమ ఉంటుందే తప్ప అతడు ఎటూపోడు"

# బుక్‌ఫెయిర్ సొసైటీ అక్రమాలు వెలుగులోకి నిజమెంత



**హైదరాబాద్, డిసెంబర్ 22:** కొన్ని పుస్తకాలు రుచి చూడాలి. మరికొన్నింటిని మింగాలి. ఇంకొన్నింటిని నమిలి జీర్ణం చేసుకోవాలి' అంటారు ఓ ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్త. దీన్ని అక్షరాలా హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటీ పాత కార్యవర్గం నిజం చేశారా? అంటే అవుననే అంటున్నారు కొత్తకార్యవర్గ సభ్యులు. కాకపోతే పుస్తకాల సారాన్ని జీర్ణంచేసుకోవడం కాదు. పుస్తకాల పండుగను అడ్డుపెట్టుకొని 2014 నుంచి 2022 వరకు బాధ్యతలు నిర్వర్తించిన అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, కార్యదర్శి కోయ చంద్రమోహన్, కోశాధికారి రాజేశ్వర రావు... ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారంటూ ప్రస్తుత కార్యవర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు. వారు బాధ్యతలు నిర్వర్తించిన పదేళ్లకు సంబంధించిన ఆర్థికలావాదేవీల తాలూకూ రసీదులు, మినిట్ పుస్తకాలు, ఓచర్లు, బ్యాంకు స్టేట్మెంట్‌కు సంబంధించి ఒక్క కాగితం కూడా తమకు అప్పగించలేదని ప్రస్తుత అధ్యక్షుడు, కవి యాకూబ్ చెప్పారు. (ఆదివారం) బుక్‌ఫెయిర్ సొసైటీ ప్రత్యేకంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జావాబుదారీగా లేని కారణంగానే కోయ చంద్రమోహన్‌కు చెందిన తెలంగాణ పబ్లికేషన్ స్టాల్ నిరాకరించామని స్పష్టం చేశారు. అదీ ముందస్తుగా నాలుగు సార్లు లేఖలు పంపించినా అవతలి వారి నుంచి స్పందన రాకపోవడంతో సర్వసభ్య కమిటీ సమష్టి నిర్ణయంతో చర్యలు తీసుకున్నామని తెలిపారు. అతని చిత్తశుద్ధి లేమిని తెలంగాణ అస్తిత్వానికి ముడిపెట్టడం సమంజసం కాదని ఆక్షేపించారు. ఇప్పటికైనా తాము అడిగిన వాటిని వారంలోగా అందిస్తానని లేఖరాసిస్తే, తెలంగాణ పబ్లికేషన్స్‌కు స్టాల్ కేటాయిస్తామని ప్రకటించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు మృతి



**మంచిర్యాల, డిసెంబర్ 22:** రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ జిల్లా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద (సోమవారం) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# త్వరలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో

**హైదరాబాద్ :** త్వరలో తెలంగాణలోనూ ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఎస్ఐఆర్ జరగని అన్ని రాష్ట్రాల్లోనూ మూడో దశలో సర్వే ఉంటుందని ఆయన వెల్లడించారు. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతమైందని, ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో కొనసాగుతోందని చెప్పారు. బిహార్‌లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రామాణికంగా తీసుకుని, తెలంగాణలోనూ బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఎలాంటి ఫిర్యాదులు లేకుండా : హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆదివారం బీఎలవోలతో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా "దేశ ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక. మన దేశ ఎన్నికల వ్యవస్థ నిర్వహణను ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోంది. బిహార్?లో ఎస్ఐఆర్ సర్వేను బీఎల్‌వోలు విజయవంతం చేసి, దేశానికి మార్గనిర్దేశం చేశారు. అక్కడ ఎస్?ఐఆర్ నిర్వహించిన తర్వాత 7.5 కోట్ల మందితో ఓటర్ల జాబితాను విడుదల చేశాం. అందుకు ఎలాంటి సమస్య రాలేదు. వాటిపై ఫిర్యాదు కూడా రాలేదు. అక్కడ ఎన్నికలు జరిగాక ఈవీఎంలు, వీవీప్యాట్లపై కూడా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాలేదు" అని వివరించారు."తెలంగాణలో సగటున 930 మంది ఓటర్లకు ఒక బీఎల్‌వో ఉంటారు. ఇప్పటికే ఎస్ఐఆర్ చేసిన చోట్ల



చనిపోయిన వారి పేర్లు, ఒక వ్యక్తికి రెండు ఓట్లు వంటివి కనిపించాయి. ఇలాంటివి తెలంగాణలోనూ ఉండవచ్చు. ఎస్ఐఆర్ ద్వారా అలాంటి వాటిని సవరించాలి. దేశంలో రాజ్యాంగానికి అతి పెద్ద సైనికుడు బీఎల్‌వోనే. ప్రస్తుతం దేశంలో ఎన్నికల కోసం 1.80 కోట్ల మంది సిబ్బంది పని చేస్తున్నారు. ఏడు దేశాల నుంచి 20 మంది ప్రతినిధులు వచ్చి బిహార్ ఎన్నికలను పరిశీలించారు" డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, అదనపు ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర ఉప ఎన్నికల అధికారి హరిసింగ్ పాల్గొన్నారు.ఆధార్ కార్డు కేవలం ఐడెంటిటీ కార్డు కాదు : ఈ సమావేశంలో బీఎల్‌వోలు అడిగిన ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ సమాధానాలిచ్చారు. పట్టణ ప్రాంతాల పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి స్థానిక ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని కొనియాడారు. దేశంలో ఎన్నికలు పూర్తిగా చట్టప్రకారమే జరగుతున్నాయని స్పష్టం చేశారు. బీఎల్‌వోలకు రూ.6 వేల నుంచి రూ.12 వేలు : ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని అన్నారు. వలస ఓటర్లు ఏదైనా ఒక ప్రాంతంలో ఓటింగ్‌ను కలిగి ఉండాలని చెప్పారు. బీఎల్?వోల గౌరవ వేతనం రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు పెంచామని తెలిపారు. ఆధార్ కార్డు అనేది కేవలం ఐడెంటిటీ కార్డు మాత్రమేనని, ఇది దేశ పౌరసత్వాన్ని, పుట్టిన తేదీని ధ్రువీకరించే కార్డు కాదని జ్ఞానేశ్‌కుమార్ అన్నారు. ఓటరు నమోదులో ఆధార్ కార్డు ఒక ఆప్షన్ మాత్రమేనని సీఈసీ వివరించారు. 65 లక్షల మంది పేర్లను తొలగింపు : ఎలక్షన్ కమిషన్ బిహార్‌లో ఇటీవల ఎస్ఐఆర్ చేపట్టి ఒక ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అందులో ఏకంగా 65 లక్షల మంది పేర్లను తొలగించినట్లు తెలిపింది. దీనిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణలూ వచ్చాయి. అయితే దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం మాత్రం తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీని ఆదేశించింది.

# రాచకొండ పరిధిలో ఈ ఏడాది పెరిగిన నేరాల సంఖ్య



రాచకొండ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 4,414 కేసులు నమోదయ్యాయని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం 2025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేశారు. గత ఏడాది 28, 626 కేసులు నమోదు కాగా, 2025లో 33,040 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. కిడ్నాప్ కేసులు 579 నమోదు కాగా, ఫోక్సో కేసులు 1,224 నమోదయ్యినట్టు తెలిపారు. మర్డర్ ఫర్ గెయిన్ కేసులు 3,దోపిడీ ( 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీ 589 , వాహనాల చోరీలు 876 , సాధారణ చోరీలు 1, 161 ,హత్యలు 73 , అత్యాచారాలు 330 , వరకట్నం చావులు 12 ,గ ృహ హింస 782 కేసులు నమోదైనట్లు చెప్పారు.ఈఏడాది 20 కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం స్వాధీనం చేసుకుని 668 మంది నిందితులను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఇందులో 256 డ్రగ్స్ కేసులు నమోదు చేశామని, ఇందులో 2,090 కిలోల గంజాయి, 35 కిలోల గంజాయి చాక్లలెట్లు, 34 కేజీల హ్యాశిష్ ఆయిల్ , 216 గ్రాముల ఎండీఎంఏ , 10 కిలోల ఓపీఎం, 242 గ్రాముల హెరాయిన్ , 35 కిలోల గసగసాల సామగ్రి సీజ్ చేసినట్లు వివరించారు.

# కేసీఆర్‌ది అంతా నటనే: మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబర్ 22:** బీఆర్ఎస్ బలహీనమైందని కేసీఆర్‌కు అర్థమైందని.. పార్టీని కాపాడుకోవడానికే మాజీ సీఎం బయటకు వచ్చారని మంత్రి జూపల్లి క ృషా?రావు వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడు మాట్లాడుతూ... కొడుకు, అల్లుడు వల్ల పార్టీ దిగజారుతోందని కేసీఆర్ భావించారని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులను కాంగ్రెస్ పట్టించుకోవడం లేదనేది అబద్ధమన్నారు. కేసీఆర్ ముందు చేసే పని వెనక, వెనక చేసే పని ముందు చేశారని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ కోసం కాదు తాగునీటి కోసమే అని.. సుప్రీం కోర్టులో కేసీఆర్ ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు.కేసీఆర్ నీళ్ల విషయంలో అనేక తప్పిదాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ



నీటి హక్కులను వాడుకోవడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బీజేపీ ప్రతి అడుగులో బీఆర్ఎస్ తోడుగా ఉందని ఆరోపించారు. జగన్ దగ్గరకు వెళ్ళి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని కేసీఆర్ అన్నారని.. నీటి హక్కులను సాధించకపోవడంలో వైఫల్యం కేసీఆర్ దే అని వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టులపై ప్రేమ ఉన్నట్టు కేసీఆర్ నటిస్తున్నారని మంత్రి విమర్శలు గుప్పించారు.యూరియాపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ.. యూరియా కొరతకు కేంద్రమే కారణమన్నా రు. సప్లయ్ లేనప్పుడు డిమాండ్ ఎక్కువ అవుతుందని తెలిపారు. ఉన్న యూరియాను సక్రమంగా ఇవ్వాలనుకోవడం తమ తప్పా అని ప్రశ్నించారు. రైతులు లైన్లో ఉండడం చూడలేకనే ప్రత్యా మ్నాయ వ్యవస్థ తెస్తున్నామన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్ట రీ ఎందుకుతెరిపించలే దనిమంత్రిజూపల్లికృష్ణారావు ప్రశ్నించారు.

# న్నికలప్పుడే రాజకీయాలు మిగతా టైమ్‌లో ఐక్యతతో అభివృద్ధి చేసుకోవాలి

**సూర్యాపేట :** తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూప రేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు.సూర్యాపేట నియోజకవర్గంలోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని..



మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు.పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు.ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు.

# ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్




**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. తాజాగా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో (ఫుడ్ పాయిజన్ సంఘటన కలకలం రేపింది. యూనివర్సిటీ హాస్టల్‌లో భోజనం చేసిన అనంతరం దాదాపు 25 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనట్టు తెలిసింది.ఆహారం కలుషితం కావడంతో విద్యార్థులు డీహైడ్రేషన్, వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. పరిస్థితి విషమించడంతో యూనివర్సిటీ సిబ్బంది వెంటనే స్పందించి బాధిత విద్యార్థులను చికిత్స నిమిత్తం రాజేంద్రనగర్‌తో పాటు సమీప ప్రాంతాల్లోని పలు హాస్పిటల్స్‌కు తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు తెలిసింది.

# నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధికి పాటుపడాలి

**మునుగోడు, డిసెంబర్ 22 :** మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాలకవర్గంతో కలిసి ప్రాచీన శివరామ ఆలయంలో పూజలు నిర్వహించి, చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కేటాయించి అభివ ృద్ధికి పాటుపడాలని కోరారు. ఎన్నికల్లో



గెలుపోటములు సహజమని, ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పాలకవర్గం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని చెప్పారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్దే ప్రధాన లక్ష్యంగా అందరిని కలుపుకుని మునుగోడు గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. ప్రత్యేక అధికారి, మునుగోడు సూపరింటెండెంట్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల , మాజీ ప్రజా ప్రతినిధులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం !




రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్ల విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది ఎవరేం చేశారు అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళు -నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమై నయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించింద్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి. అయితే మేధావుల సమక్షంలో అసెంబ్లీ బయట చర్చిస్తే మంచింది.

# రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష



## ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్

**భువనేశ్వర్,డిసెంబర్22:** ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్క్‌లు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి. ముగ్గురు అదనపు సూపరింటెండెంట్లు, 24మంది ఇన్స్పెక్టర్లు, 86మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లతో పాటు వందమందికి పైగా హోమ్ గార్డులు, ట్రాఫిక్ సిబ్బందిని అభ్యర్థులను పర్యవేక్షించారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుద్యోగ సమస్యకు ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఉపాధి కల్పనలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందని మండిపడ్డాయి.


# భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

## ఇరు దేశాల మధ్య కుదరిన ఒప్పందం



**న్యూఢిల్లీ,డిసెంబర్22:** భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్-న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఏ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదర్చుకున్నది ఏడవ ఒప్పందం. ’9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగుపరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

# ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రెండు నౌకలు



## - రష్యా అధికారుల ధృవీకరణ

**మాస్కో,డిసెంబర్22:** ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రెండు నౌకలు దెబ్బతిన్నట్లు రష్యా అధికారులు సోమవారం తెలిపారు. డ్రోన్ దాడిలో రెండు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నౌకల్లో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంతంలోని నల్లసముద్ర తీరంలో ఉన్న వోల్నా గ్రామంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడిందని క్రాస్నోడార్ ప్రాంతానికి చెందిన కార్యనిర్వాహక ప్రధాన కార్యాలయం టెలిగ్రామ్‌యాప్‌లో పేర్కొంది. నల్లసముద్రంలోని వోల్నా టెర్మినల్ వద్ద ఉన్న నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా ఖాళీ చేయించామని తెలిపింది. డ్రోన్ దాడితో 1,500 చదరపు మీటర్ల వరకు మంటలు వ్యాపించాయని, స్థానిక కాలమానం 2.00 గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ తరచుగా క్రాస్నోడార్ ప్రాంతంపై విరుచుకుపడుతోందని రష్యా ఆర్మీ తెలిపింది. శుద్ధి కర్మాగారాలు, ఇంధన గిడ్డంగులు, ఓడరేవులు మరియు వైమానిక స్థావరాలను లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేస్తోందని పేర్కొంది.నల్లసముద్ర ప్రాంతం రష్యా ఇంధన ఎగుమతులు మరియు సైనిక వ్యూహాలకు ముఖ్యమైన కేంద్రంగా ఉంది. క్రిమియా సరిహద్దులో, దక్షిణ ఉక్రెయిన్‌లోని డ్రోన్ పరిధిలో ఉంది. నల్లసముద్ర ప్రాంతంలోని వోల్నా గ్రామం రష్యాకు కీలకం. ఇది 2014లో ఉక్రెయిన్ నుండి విలీనం చేయబడిన క్రిమియన్ ద్వీపకల్పానికి ప్రధాన భూభాగాన్ని అనుసంధానిస్తుండటంతో పాటు కెర్చ్ జలసంధిపై ఉన్న క్రిమియన్ వంతెనకు దగ్గరగా కూడా ఉంటుంది.

# అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

## 25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి

**తిరుమల,డిసెంబర్ 25:** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్చుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరించారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

# విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు





ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కాను ంది. ఈ టోర్నీలో ఇప్పటికే టీమిండియా వెటర న్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడు తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో మరో ముగ్గురు స్టార్ ప్లేయర్లు చేరా రు. ఈ టోర్నీకోసం పంజాబ్ 18 మందితో కూడిన జట్టును ప్రకటించింది. టీమిండియా ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మలకు ఇందులో అవకాశం కల్పిం చారు. వికెట్ కీపర్, బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌తో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అన్మోల్ ప్రీత్ సింగ్, రమణ్ దీప్ సింగ్, సన్వీర్ సింగ్‌ను ఎంపిక చేశారు. అయితే కెప్టెన్ ఎవర నేది మాత్రం వెల్లడించలేదు.పంజాబ్ తమ ఏడు లీగ్ దశ మ్యాచ్‌లను జైపూర్‌లో ఆడను ంది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం, గోవా, ముంబైతో తలపడ నుంది. ఈ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తా యి. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో గిల్, అభిషేక్, అర్ష్‌దీప్ ఎంపికైతే.. విజయ్ హజారే ట్రోఫీకి వారు ఎన్ని మ్యాచ్‌లకు అందు బాటులో ఉంటారో చూడాలి.విజయ్ హజారే ట్రోఫీకి పంజాబ్ జట్టు:శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), హర్నూర్ పన్ను, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉదయ్ సహారాన్, నమన్ ధీర్, సలీల్ అరోరా, సన్వీర్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, జషన్‌ప్రీత్ సింగ్, గుర్నూర్ బ్రార్, హర్‌ప్రీత్ బ్రార్, రఘు శర్మ, క్రిష్ భగత్, గౌరవ్ చౌదరి, సుఖదీప్ బజ్వా.

# గిల్ కెరీర్‌కు బీసీసీఐ చెక్




టీమిండియా స్టార్ ఓపెనర్, కాబోయే మూడు ఫార్మాట్ల కెప్టెన్‌గా భావించిన శుభ్‌మన్ గిల్?కు బీసీసీఐ ఊహించని షాక్ ఇచ్చింది. 2026 టీ20 ప్రపంచకప్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో గిల్‌కు చోటు దక్కలేదు. వైస్ కెప్టెన్ హోదాలో ఉన్న ఆటగాడిని ఏకంగా జట్టు నుంచే తప్పించడం క్రికెట్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా, ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా సెలక్టర్లు ఎంపిక చేశారు.బీసీసీఐ, సెలక్టర్ల మధ్య జరిగిన అంతర్గత గందరగోళమే గిల్ ఉద్వాసనకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందే గిల్‌ను టీ20ల్లో కీలక ఆటగాడిగా, భవిష్యత్తు నాయకుడిగా మార్చాలని ఒక ప్రణాళిక రచించారు. విరాట్ కోహ్లీ గతంలో పోషించిన యాంకర్ పాత్రను (ఒకవైపు వికెట్ పడకుండా కాపాడుతూ ఇతరులకు అటాక్ చేసే అవకాశం ఇవ్వడం) గిల్‌కు అప్పగించాలని భావించారు. ఈ క్రమంలోనే గిల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఖాయమని భరోసా ఇచ్చారు. కానీ మారిన టీ20 ఫార్మాట్ వేగం ముందు గిల్ నెమ్మదైన ఆటతీరు టీమ్ మేనేజ్‌మెంట్‌ను అసంతృప్తికి గురిచేసింది.గిల్ తన చివరి 15 టీ20 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. ఒకవైపు పవర్ ప్లేలో భారీ స్కోరు సాధించాలనే ఒత్తిడి, మరోవైపు ఇన్నింగ్స్‌ను నిలబెట్టాలనే బాధ్యత.. ఈ రెండింటి మధ్య గిల్ నలిగిపోయాడు. స్ట్రైక్ రేట్ పడిపోవడంతో పాటు నిలకడగా పరుగులు రాకపోవడంతో సెలక్టర్లు కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదు. అదే సమయంలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో అదరగొట్టిన ఇషాన్ కిషన్, నిలకడగా రాణిస్తున్న సంజూ శాంసన్ వైపు మొగ్గు చూపారు.ఈ మొత్తం ఎంపిక ప్రక్రియలో కమ్యూనికేషన్ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. జట్టు ప్రకటన వచ్చే వరకు కూడా తనను తొలగిస్తున్నారనే విషయం గిల్‌కు తెలియదట. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గానీ, కోచ్ గౌతమ్ గంభీర్ గానీ అతడికి ఈ విషయం ముందే చెప్పకపోవడం చర్చనీయాంశమైంది. 25 ఏళ్ల వయసులోనే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఆశించిన ఆటగాడికి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచకప్ బెర్త్ మిస్ అవ్వడం అతడి కెరీర్‌కు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆసియా చేజారె ఫైనల్లో పాక్ చేతిలో భారత్ ఓటమి




దుబాయ్ : అండర్-19 ఆసియాకప్‌లో యువ భారత్‌కు చుక్కెదురైంది. ఆదివారం జరిగిన టోర్నీ ఫైనల్లో టీమ్ండియా 191 పరుగుల తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ చేతిలో చిత్తుగా ఓడింది. రికార్డు స్థాయిలో తొమ్మిదో సారి టైటిల్‌ను ఒడిసిపట్టుకుందామనుకున్న యువ భారత్ ఆశలపై దాయాది పాక్ నీళ్లు గుమ్మరించింది. పాక్ నిర్దేశించిన 348 పరుగుల లక్ష్యఛేదనలో టీమ్ఇండియా 26.2 ఓవర్లలో 156 పరుగులకే కుప్పకూలింది. అలీ రెజా (4/42), హుజైఫా అఫ్సాన్ (2/12), అబ్దుల్ సుభాన్ (2/29) ధాటికి భారత యువ బ్యాటర్లు వరుస విరామాల్లో వికెట్లు కోల్పో యారు. టోర్నీలో సూపర్‌ఫామ్ మీద ఉన్న వైభవ్ సూర్యవంశీ(26), ఆరోన్ జార్జ్(16), విహాన్ మల్హోత్ర(7), అభిజ్ఞాన్ కుందు(13) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు.పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ పాక్ బౌలర్లు చెలరేగడంతో మన బ్యాటర్లు చేష్టలుడి గిపోయారు. అంతకుముందు సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 172, 17ఫోర్లు, 9 సిక్సులు) భారీ సెంచరీతో పాక్ నిర్ణీత 50 ఓవర్లలో 347/8 స్కోరు చేసింది. పసలేని భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ సమీర్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఆసియాకప్‌లో పాక్ తరఫున అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. సమీర్‌కు తోడు అహ్మద్ హుస్సేన్ (56) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. దీపేశ్ దేవేంద్రన్ (3/83), కిలాన్ పటేల్ (2/44) ఫర్వాలేదనించారు. సమీర్ మిన్హాస్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది.కాలి దుమ్ముతో సమానం ధాటిగా ఆడే క్రమంలో వైభవ్ వికెట్ పారేసుకొన్నాడు. అతడు అవుటై తిరిగి వెళ్తున్న సమయంలో పాక్ బౌలర్ అలీ రెజా సంబరాలు సూర్యవంశీకి ఆగ్రహం తెప్పించాయి. దీంతో వెనక్కితిరిగి నోటికి పనిచెప్పిన వైభవ్.. నువ్వు నా బూటుకు అంటిన దుమ్ముతో సమానం అన్నట్టుగా వేలు చూపిస్తూ సంజ్ఞ చేశాడు. అంతకుముందు భారతకెప్టెన్ ఆయుష్ అవుటై వెళ్తున్నప్పుడు కూడా అలీ రెజా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించాడు. దీంతో డగౌట్‌కు వెళ్తున్న ఆయుష్ ఆగ్రహంతో వెనక్కి వచ్చి ఏదో అన్నాడు.ట్రోఫీని బహూకరించిన నఖ్వీఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) చీఫ్, పాకిస్థాన్ మంత్రి అయిన మొహిసిన్ నఖ్వీ విజేతలకు పతకాలు, ట్రోఫీని ప్రదానం చేశారు. అయితే, భారత్‌కు చెందిన ప్రతినిధులు ఎవరూ ఈ కార్యక్రమంలో కనిపించలేదు. రన్నరప్ చెక్‌ను అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మిర్వాసి అష్రఫ్ చేతుల మీదుగా భారత కెప్టెన్ ఆయుష్ అందుకొన్నాడు. కాగా, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. నఖ్వీ నుంచి భారత సీనియర్ జట్టు ఆసియా కప్‌ను అందుకొనేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే.

# ఈఎంఐలు మరింత తగ్గనున్నాయ్ న్యూ ఇయర్ వేళ ఆర్బీఐ మరో శుభవార్త



దేశ ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరో గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. గతంలో 5.50 శాతంగా ఉన్న రెపో రేటును 5.25 శాతానికి పరిమితం చేసింది. మూడు రోజుల పాటు జరిగిన ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్బీఐ ప్రకటనతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తూ వస్తున్నాయి. దీని వల్ల ఫ్లోటింగ్ రేటు వడ్డీ ఆప్షన్ ఎంచుకుని లోన్లు తీసుకున్నవారిని ఈఎంఐ తగ్గనుంది. అలాగే కొత్తగా తీసుకు నేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందనున్నాయి. ఈ క్రమంలో త్వరలో ఆర్బీఐ మరోసారి శుభవార్త అందించనుందని తెలుస్తో ంది. అదేంట ంటే..?ఆర్బీఐ మరోసారి రెపో రేటును తగ్గిచంనుందని తెలుస్తోంది. ఫిబ్రవరిలో మరోసారి ఆర్బీఐ మానీటరీ పాలసీ సమావేశం జరగనుంది. ఈ మీటింగ్‌లో చర్చించి రెపో రెటును మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశముందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో తెలిపింది. ఇదే జరిగితే ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న రెపో రేటు 5 శాతానికి పడిపోనుంది. దీని వల్ల లోన్ల ఈఎంఐలు భారీగా తగ్గనున్నాయి. అంతేకాకుండా అతి తక్కువ వడ్డీకే కొత్తగా రుణాలు పొందే అవకాశముంది. ఫిబ్రవరి లేదా ఏప్రిల్‌లో ఆర్బీఐ మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించనుంది. కఠినమైన పరిస్థితుల క్రమంలో ఫిబ్రవరిలోనే సమావేశం జరిగే అవకాశముందని, రెపో రేటును తగ్గించే అవకాశం ఖచ్చితంగా ఉందని తన రిపోర్టులో వెల్లడించింది.రెపో రేటును 5 శాతానికి దిగువకు కూడా తగ్గించే అవకాశం లేకపోలేదని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో పొందుపర్చింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించి ధరల ఒత్తిళ్ల గురించి ఆర్బీఐ పలుమార్లు ప్రస్తావించిన క్రమంలో రెపో రేటును తగ్గించే అవకాశాలే ఉన్నాయని అంచనా వేసింది. ఈ ఏడాదిలో ఇప్పటికే నాలుగుసార్లు రెపో రెపో తగ్గించారు. వచ్చే ఏడాదిలో తగ్గిస్తే రుణాలు మరింత చవకకు లభిఅ వకాశముంది. మరి ఆర్బీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# కొత్త ఏడాదిలో పసిడి ధరలు తగ్గుతాయా



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. దీపావళికి ముందు బంగారం ధర గణనీయంగా పెరిగింది. కానీ తరువాత అది క్రమంగా తగ్గింది. ఇప్పుడు మరోసారి బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగి ఆల్‌టైమ్ రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. 2025లో బంగారం ధర దాదాపు 73-75 శాతం పెరిగింది. 2025 జనవరి 1న 10 గ్రాముల బంగారం ధర రూ.78,000గా ఉంది. ఇప్పుడు డిసెంబర్ నెలలో అదే 10 గ్రాములకు రూ.1,37,000కి చేరుకుంది. గత 46 సంవత్సరాలలో బంగారం ధర ఇంతగా పెరగడం ఇదే మొదటిసారి. అందుకే పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలా వద్దా అని ఆలోచిస్తున్నారు.బంగారం ధరలు 10 గ్రాములకు రూ.135,590 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. లో బంగారం ధరలు రూ.1,34,200 వద్ద ఉన్నాయి. అక్టోబర్ 2023 నుండి బంగారం ధరలు దాదాపు 139 శాతం పెరిగాయి. బంగారం, వెండి ఒక సంవత్సరంలో చాలా రాబడిని ఇచ్చాయి. అందుకే ఈ ధర రాబోయే సంవత్సరం అంటే 2026లో కూడా పెరుగుతుందా అనేది ప్రశ్న చాలా మందిలో ఉంది. నిపుణుల అంచనాల ప్రకారం.. బంగారం ధర వచ్చే ఏడాది కూడా ఇదే విధంగా పెరగవచ్చు.మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ రాహుల్ కలాంత్రి ప్రకారం.. ప్రస్తుతం ప్రపంచ స్థాయిలో పెద్ద సంఘటనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ బంగారం, వెండి గత వారం ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. %ఖూ% సెంట్రల్ బ్యాంక్, ఫెడరల్ రిజర్వ్ రెపో రేటును తగ్గించడం వల్ల వెండి ధర గణనీయంగా పెరిగింది. ఈ సంవత్సరం వెండి ధర దాదాపు 100 శాతం పెరిగింది. ఇదిలా ఉండగా ఈ సంవత్సరం బంగారం ధరలు పెరుగుతున్నప్పటికీ, పెట్టుబడిదారులు ఒక వ్యూహాన్ని రూపొందించుకోవాలి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు, బంగారం ధరల తగ్గుదల మంచి పెట్టుబడి అవకాశంగా ఉంటుంది.

# 2026లో జిడిపి భారత వృద్ధి ఎలా ఉండబోతుంది

# అమెరికా సంస్థ సంచలన రిపోర్ట్!




ప్రపంచ ఆర్థిక మందగమనం మధ్య, భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ పెట్టుబడి బ్యాంకు గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. భారతదేశం 2025లో 7.6 శాతం, 2026లో 6.7 శాతం వృద్ధిని సాధించగలదు. ఈ రేట్లు భారతదేశాన్ని ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా చేస్తాయి. ఆ నివేదిక ప్రకారం.. ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు భారతదేశాన్ని చైనా, పాశ్చాత్య దేశాల నుండి వేరు చేస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఈ నివేదిక చైనా ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. 2026లో %+ఞా% వృద్ధి 4.8 శాతంగా ఉంటుందని అంచనా. గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. చైనా తయారీ రంగం ఇప్పటికీ బలంగా అభివృద్ధి చెందుతోంది, తక్కువ ధరలకు అధిక-నాణ్యత ఉత్పత్తులను ఉత్పత్తి చేయగల దాని సామర్థ్యం చెక్కుచెదరకుండా ఉంది. బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్త జాన్ హాట్జియస్ ప్రకారం, అధిక సుంకాలు ఉన్నప్పటికీ, చైనా ఎగుమతులపై ప్రభావాన్ని ఎక్కువగా భర్తీ చేసింది.అయితే చైనా దేశీయ ఆర్థిక వ్యవస్థలోని అనేక ప్రాంతాల్లో బలహీనత కొనసాగుతుందని కూడా నివేదిక పేర్కొంది. 2026ఇదే కాలంలో చైనా ఆర్థిక వృద్ధి 5 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, అమెరికా, యూరోజోన్‌లో వృద్ధి 3 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు.2026లో ప్రపంచ జిడిపి వృద్ధి సగటున 2.8 శాతంగా ఉంటుందని అంచనా వేశారు, ఇది భారత్ అంచనా వేసిన వేగం కంటే చాలా వెనుకబడి ఉంది. బలమైన దేశీయ డిమాండ్, మౌలిక సదుపాయాల పెట్టుబడి, సాపేక్షంగా స్థిరమైన స్థూల ఆర్థిక పరిస్థితులు భారతదేశ ఆర్థిక వృద్ధిని నడిపిస్తున్నాయి. ఈ అంశాలు లో ఆస్తి రంగం %+ఞా% వృద్ధిని దాదాపు 1.5 శాతం పాయింట్లు ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. బలమైన తయారీ, బలహీనమైన దేశీయ డిమాండ్ చైనా కరెంట్ ఖాతా మిగులు విస్తరణకు దారితీస్తాయని భావిస్తున్నారు, ఇది రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

# విన్నర్ ప్రైజ్ మనీకి కోతపెట్టిన డీమాన్



బిగ్ బాస్ సీజన్ 9.. గ్రాండ్ ఫినాలే మొదలైంది. గత వారం రోజులుగా ఈ సీజన్ విన్నర్ ఎవరనేదానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. కళ్యాణ్, తనూజ ఇద్దరిలో ఒకరు ఈ సీజన్ విన్నర్ కానున్నారు. టాప్ 5 స్థానంలో సంజన ఎలిమినేట్ కాగా.. ఎవరు ఊహించని విధంగా నాలుగో స్థానంలో బయటకు వచ్చేశాడు ఇమ్మాన్యుయేల్. సీజన్ మొదటి నుంచి ఎంటర్టైన్మెంట్ తో అలరిస్తూ.. టాస్కులలో అదరగొట్టేశాడు. అలాగే సోషల్ మీడియా లెక్కల ప్రకారం అత్యధిక ఓటింగ్ తో ఇమ్మాన్యుయేల్ మూడవ స్థానంలో ఉన్నాడు. కానీ బిగ్ బాస్ లెక్కలు వేరు కదా.. అందరికీ ఊహించని విధంగా నాలుగో స్థానంలో బయటకు వచ్చేశాడు.ఇదిలా ఉంటే.. టాప్ 3గా డీమాన్ పవన్, కళ్యాణ్ పడాల, తనూజ ఉన్నారు. వీరిలో ఒకు బయటకు వచ్చారు. మూడవ స్థానంలో డీమాన్ పవన్ బయటకు వచ్చేశాడు. టాప్ 3ని ఆకర్షించేందుకు రూ.15 లక్షల సూట్ కేస్ ప్రైజ్ తో హౌస్ లోకి అడుగుపెట్టారు. భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా ప్రమోషన్లలో భాగంగా హీరోయిన్లు ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతితో కలిసి బిగ్ బాస్ స్టేజ్ పైకి వచ్చారు రవితేజ. వీరిద్దరు సూట్ కేస్ తీసుకుని లోపలికి వెళ్లారు. టాప్ 3లో ఉన్నవారిలో ఒకరికి ఈ సూట్ కేస్ ఆఫర్ చేశారు.ఈ ఆఫర్ తనూజ రిజెక్ట్ చేయగా.. డీమాన్ ఈ ఆఫర్ తీసుకున్నారు. దీంతో టాప్ 3లో డీమాన్ రూ.15 లక్షల సూట్ కేస్ తో బయటకు వచ్చారు. ఇక ఇప్పుడు టాప్ 2 కంటెస్టెంట్స్ తనూజ, కళ్యాణ్ మధ్య విన్నర్ ఎవరనే ఉత్కంఠ నెలకొంది.

# భాషతో నాకేం పని హద్దులు దాటితేనే అవకాశాలు



వెండితెరపై ఒక వెలుగు వెలుగుతున్న ఆ తార గురించి ఇప్పుడు ఇండస్ట్రీ మొత్తం చర్చించుకుంటోంది. కేవలం అందంతోనే కాకుండా తన నటనతో కోట్ల మంది మనసులను గెలుచుకుంది. ఒకప్పుడు సీరియల్స్ ద్వారా కెరీర్ ప్రారంభించిన ఈ చిన్నది, ఇప్పుడు సౌత్ నుంచి నార్త్ వరకు ఒక వెలుగు వెలుగుతోంది. ముఖ్యంగా తెలుగులో ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. క్లాస్ అయినా మాస్ అయినా తనదైన నటనతో మెప్పించడం ఈమె ప్రత్యేకత. ఇప్పుడు తాజాగా ఈ భామ తన సినీ ప్రయాణం గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.తనకు భాషలతో పనిలేదని, సరిహద్దులు దాటి నటించడమే ఇష్టమని చెబుతున్న ఈ నటి మరెవరో కాదు.. మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మృణాల్, వరుసగా పెద్ద ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. హాయ్ నాన్న లాంటి సినిమాలతో తనలోని వైవిధ్యాన్ని చాటుకుంది. ఇప్పుడు కేవలం తెలుగుకే పరిమితం కాకుండా అటు హిందీలో కూడా క్రేజీ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సాధారణంగా హీరోయిన్లు ఒక భాషలో సక్సెస్ రాగానే అక్కడే స్థిరపడిపోతుంటారు. కానీ మృణాల్ మాత్రం విభిన్నమైన మార్గాన్ని ఎంచుకుంది. తనకు కథ నచ్చితే అది ఏ భాష అయినా సరే నటించడానికి సిద్ధమని కుండబద్దలు కొట్టి చెబుతోంది.తాజాగా మృణాల్ మాట్లాడుతూ.. "నేను ఒక భాషకు మాత్రమే పరిమితం కావాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక నటిగా అన్ని రకాల సంస్కృతులను, భాషలను అనుభవించాలని నా కోరిక. చెరగని ముద్ర వేసిన మృణాల్, వరుసగా పెద్ద ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. హాయ్ నాన్న లాంటి సినిమాలతో తనలోని వైవిధ్యాన్ని చాటుకుంది. ఇప్పుడు కేవలం తెలుగుకే పరిమితం కాకుండా అటు హిందీలో కూడా క్రేజీ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. సాధారణంగా హీరోయిన్లు ఒక భాషలో సక్సెస్ రాగానే తెలుగు సినిమాల్లో నటించడం వల్ల నాకు ఎంతో గౌరవం దక్కింది. ఇక్కడి ప్రేక్షకులు నన్ను తమ ఇంటి ఆడబిడ్డలా ఆదరిస్తున్నారు. అదే సమయంలో హిందీలో కూడా మంచి సినిమాలు వస్తున్నాయి. భాష అనేది కేవలం భావవ్యక్తీకరణకు ఒక సాధనం మాత్రమే అని నేను నమ్ముతాను. మంచి కథ ఉంటే ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి నటిస్తాను" అని మనసులో మాట బయటపెట్టింది.మృణాల్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు టాలీవుడ్ లో చర్చనీయాంశమైంది. పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి ఆలోచనలు ఉన్న హీరోయిన్లకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. ప్రస్తుతం ఈమె అగ్ర హీరోల సరసన నటించేందుకు సైన్ చేస్తోంది. అటు బాలీవుడ్ లో కూడా తన క్రేజ్ ఏమాత్రం తగ్గకుండా చూసుకుంటోంది. గ్లామర్ పాత్రల కంటే పెర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్రలకే ఈమె మొగ్గు చూపుతోంది. ఈ స్పీడ్ చూస్తుంటే భవిష్యత్తులో ఈ చిన్నది ఇండియన్ సినిమాలోనే టాప్ హీరోయిన్ గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది. ఏది ఏమైనా భాషా సరిహద్దులను చెరిపేస్తూ మృణాల్ సాగిస్తున్న ఈ ప్రయాణం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.



# ఎక్కువగా కనిపించాలని ఆ డైరెక్టర్ ప్యాడింగ్ చేసుకోమన్నాడు

భారతీయ సినిమా ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ రాధిక ఆప్టే. విభిన్న కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటూ తనదైన నటనతో కట్టిపడేసింది. తెలుగు, హిందీ, తమిళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు.. ఇప్పుడు మాతృత్వాన్ని ఆస్వాదిస్తుంది. కొన్నాళ్ల క్రితం పండంటి బిడ్డకు జన్మనిచ్చిన రాధిక.. సినిమాలకు దూరంగా ఉంటుంది. ఇటీవలే ఆమె కథానాయికగా నటించిన సాలి మొహబ్బత్ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ క్రమంలోనే ఈ చిత్రం ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధిక.. తన కెరీర్ మొదట్లో ఎదురైన పరిస్థితుల గురించి చెప్పుకొచ్చింది.సౌత్ ఇండస్ట్రీలో ఓ సినిమా చేస్తున్న సమయంలో డైరెక్టర్ ప్యాడింగ్ చేసుకోమని చెప్పారని తెలిపింది. ఎక్కువగా కనిపించేలా చేయాలని .. అందుకే ప్యాడింగ్ చేసుకోమన్నారని.. అప్పుడు తనకు చాలా ఇబ్బందిగా అనిపించిందని తెలిపింది. "సౌత్ ఇండియాలోని ప్రతి ఇండస్ట్రీ నుంచి అద్భుతమైన సినిమాలు వస్తున్నాయి. నేను దక్షిణాదిలో కొన్ని సినిమాలు చేశాను. ఆ మూవీ షూటింగ్ సమయంలో కఠినమైన పరిస్థితులు ఎదుర్కొన్నాను. ఆ మూవీ షూటింగ్ సెట్ లో నేను ఒక్క అమ్మాయినే ఉన్నాను. బ్రెస్ట్ పెద్దగా కనిపించేందుకు ప్యాడింగ్ చేయాలని అన్నారు. తప్పక ఒప్పుకున్నాను. అయినా ఇంకా ప్యాడింగ్ చేయాలని అన్నారు. వెంటనే నేను కుదరదు అని చెప్పాను. అప్పుడు నాకు మేనేజర్ లేదు. ఒక్కదాన్నే అమ్మాయిని" అంటూ చెప్పుకొచ్చింది.రాధిక ఆప్టే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఆమె పలు చిత్రాల్లో నటించింది. నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేసింది. అలాగే తన శరీరం, బరువు హెచ్చుతగ్గులు, ఇండస్ట్రీలో ఒత్తిళ్ల గురించి అనేక విషయాలు బయటపెట్టింది.

# సమంత-శోభితతో నాగ చైతన్య క్యూట్ పిక్



అక్కినేని నాగ చైతన్య, శోభిత ధూళిపాళ ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సెలబ్రిటీ కపుల్ తమ ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీని ఘనంగా కాకుండా సింపుల్‌గా జరుపుకున్నారు. పెళ్లైనప్పటి నుంచి వీరి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. తాజాగా నాగ చైతన్య, తన భార్య శోభితతో పాటు ఆమె సోదరిలతో కలిసి దిగిన ఓ ఫ్యామిలీ ఫోటో నెట్టింట సందడి చేస్తోంది. ఈ పిక్ అక్కినేని అభిమానులతో పాటు సాధారణ నెటిజన్లలో కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే ఈ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా మారడానికి ఓ ఆసక్తికర కారణం ఉండటమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.సెలబ్రిటీల ఫ్యామిలీ ఫోటోలు వైరల్ కావడం కామనే. కానీ ఈ ఫోటోలో శోభిత సోదరి కనిపిస్తుండగా, ఆమె పేరు 'సమంత' కావడమే నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షించింది. నాగ చైతన్య మరదలి పేరు సమంత ధూళిపాళ్ల కాగా, వృత్తిరీత్యా ఆమె డాక్టర్ అని తెలుస్తోంది. చై %-% శోభిత పెళ్లి వేడుకల్లోనూ ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయితే కాకతాళీయంగా చైతన్య మాజీ భార్య పేరు, రెండో భార్య సోదరి పేరు ఒకటే కావడంతో సోషల్ మీడియాలో దీనిపై విస్తృత చర్చ మొదలైంది. ఇక 'ఏమాయ చేసావే' సినిమాతో తొలిసారి కలిసి నటించిన నాగ చైతన్య %-% సమంత రూత్ ప్రభు ప్రేమలో పడి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కానీ వ్యక్తిగత కారణాలతో నాలుగేళ్లు తిరక్కుండానే పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు.అనంతరం రెండేళ్ల గ్యాప్ తర్వాత చైతన్య, నటి శోభిత ధూళిపాళతో ప్రేమలో పడి వివాహం చేసుకున్నారు. 2024 డిసెంబర్ 4న పెళ్లి ఘనంగా జరిగింది. మరోవైపు సమంత రూత్ ప్రభు కూడా తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. గత కొంతకాలంగా డేటింగ్ చేస్తున్న 'ఫ్యామిలీ మ్యాన్' దర్శకుడు రాజ్ నిడిమోరును ఆమె వివాహం చేసుకుంది. 2025 డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో వీరి పెళ్లి జరిగింది. నాగ చైతన్య %-% శోభిత ఫస్ట్ వెడ్డింగ్ యానివర్సరీకి సరిగ్గా మూడు రోజుల ముందు సమంత %-% రాజ్ వివాహం జరగడం కూడా అప్పట్లో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు నాగ చైతన్య, శోభిత, ఆమె సోదరి సమంతతో కలిసి దిగిన ఫోటో వైరల్ కావడంతో మరోసారి వీరి వ్యక్తిగత జీవితం వార్తల్లో నిలిచింది. చైతూ మాజీ భార్య పేరు, మరదలి పేరు ఒకటే కావడంతో నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. "సమంత అనే పేరుతో చైతన్య జీవితానికి స్ట్రాంగ్ కనెక్షన్ ఉంది" అంటూ కొందరు సరదాగా కామెంట్స్ చేస్తున్నారు.

# బిగ్ బాస్ తెలుగు 9 విన్నర్‌గా కామన్ మ్యాన్ కళ్యాణ్ పడాల




బిగ్ బాస్ తెలుగు 9వ సీజన్‌కు ఘనంగా ముగింపు పలికారు. ముందునుంచి వినిపిస్తున్న అంచనాలు, సోషల్ మీడియాలో సాగిన ప్రచారం, ఓటింగ్ ట్రెండ్స్ అన్నీ నిజమయ్యాయి. కామన్ మ్యాన్‌గా ఎంట్రీ ఇచ్చిన కళ్యాణ్ పడాల ఈ సీజన్ విన్నర్‌గా నిలిచారు. ఈ విషయాన్ని ఆదివారం సాయంత్రం జరిగిన గ్రాండ్ ఫినాలేలో హెూస్ట్ నాగార్జున అధికారికంగా ప్రకటించారు. చివరి దశకు తనూజ, కళ్యాణ్ మాత్రమే మిగలగా, ఇద్దరికీ నాగార్జున రూ.20 లక్షల ఆఫర్ ఇచ్చారు. అయితే టైటిల్ కోసమే ఆడుతున్నామని ఇద్దరూ ఆ ఆఫర్‌ను తిరస్కరించారు. అనంతరం స్టేజ్‌పైకి తీసుకొచ్చిన నాగార్జున విన్నర్‌ను ప్రకటించగా, కళ్యాణ్ పేరు వినిపించడంతో స్టూడియో మొత్తం హర్షధ్వానాలతో మార్మోగింది.దీంతో తనూజ రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఇంతవరకు అండగా నిలిచిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు ఆడియెన్స్ సపోర్ట్ వల్లే తాను ఈ స్థాయికి చేరుకున్నానని ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. అయితే విన్నర్‌గా కళ్యాణ్ పేరు ప్రకటించిన వెంటనే ఆమె ముఖంలో నిరాశ స్పష్టంగా కనిపించింది. ట్రోఫీ గెలిచిన వెంటనే కళ్యాణ్ పడాల భావోద్వేగానికి లోనయ్యారు. స్టేజ్‌పై నేలను తాకి ముద్దు అని చెప్పానని, ఇప్పుడు కప్ కొట్టి చూపించానని అన్నారు. తల్లిదండ్రులు పెంపకం, విలువలే తనను ఇంత దూరం తీసుకొచ్చాయని భావోద్వేగంగా వెల్లడించారు. "వాళ్లు లేనిదే నేను లేను" అంటూ కళ్లలో నీళ్లు పెట్టుకున్నారు.ఇంకా మాట్లాడుతూ ఈ విజయంలో తనకు అండగా "నువ్వు చేయగలవు అని నన్నుప్రోత్సహించింది తనూజే. ఈ సక్సెస్‌లో ఆమెకు కూడా ,, తెలియని వాళ్లు ఎంతోమంది తమ కుమారుడికి మద్దతుగా నిలిచారని, అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కళ్యాణ్ విన్నర్‌గా నిలవడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. విన్నర్‌గా కళ్యాణ్‌కు ప్రైజ్ మనీ, కారు గిఫ్ట్‌తో పాటు మరో బంపర్ ఆఫర్ కూడా లభించింది. రోఫ్ కంపెనీ తరఫున అదనంగా రూ.5 లక్షల ప్రైజ్ మనీ అందజేయడం విశేషంగా నిలిచింది. మొత్తంగా బిగ్ బాస్ తెలుగు 9 సీజన్ కామన్ మ్యాన్ విజయం తో చరిత్రలో మరో ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది.

# ఉత్కంఠ గొలిపే ఉల్కాపాతం



శంబాల' ట్రైలర్ ఇప్పుడే చూశాను. అద్భుతంగా ఉంది. ఇలాంటి సినిమాలనే ఇప్పుడంతా ఇష్టపడుతున్నారు. ట్రైలర్ ప్రామిసింగ్‌గా ఉంది. నేపథ్యంలో వచ్చే ఇంగ్లిష్ సాంగ్ అదిరిపోయింది. ఈ సినిమాతో ఆదికి మంచి విజయం దక్కాలి.' అని అగ్ర హీరో నాని అన్నారు. ఆది సాయికుమార్ హీరోగా రూపొందిన సైంటిఫిక్, మైథలాజికల్ థ్రిల్లర్ 'శంబాల'. యుగంధర్ ముని దర్శకుడు. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్‌రెడ్డి నిర్మాతలు. ఈ నెల 25న సినిమా విడుదల కానున్నది. ప్రమోషన్లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. అగ్ర హీరో నాని ట్రైలర్‌ని ఆవిష్కరించి పై విధంగా స్పందించారు. ఇక ట్రైలర్ చూస్తే.. ఆకాశంలో ఉల్క పడటంతో ట్రైలర్ మొదలైంది.'పంచభూతాల్ని శాసిస్తుందంటే ఇది సాధారణమైన శక్తికాదు' అనే డైలాగ్‌తో ఆ ఉల్క శక్తిని చూపించారు. ఊళ్లో అంతా వింతగా ప్రవర్తించడం, ఉల్కను కట్టడి చేసేందుకు పూజాలు చేయడం, ఈ మిస్టరీని ఛేదించేందుకు నాస్తికుడైన హీరో రంగంలోకి దిగడం.. 'కాశీ కాకమ్మ మజిలీకథలు ఊరి జనాలకు చెప్పండి.. నాక్కాదు' అని హీరో అనడం.. ఇలా ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ప్రవీణ్ కె.బంగారి, సంగీతం: శ్రీచరణ్ పాకాల, నిర్మాణం: షైనింగ్ పిక్చర్స్.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com